సమావేశము - VI
వాల్యూము - IV
నెం. 2

వెల : రూ. 16-00
17 జనవరి, 2017
మంగళవారం,
(శక సం. 1938,
పుష్య - 27)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

<u>విషయ సూచిక</u>

I. ప్రశ్నోత్తరాలు ... 1

II. సభా కార్యక్రమం : ... 22
   1. ప్రత్యేక ప్రస్తావనలు
   2. వాయిదా తీర్మాన తిరస్కరణ

III. లఘు చర్చ : ... 24
   సైనిక సంక్షేమం మరియు ప్రభుత్వ కార్యక్రమాల గురించి.

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎస్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (ఆరవ సమావేశము - పదిహేడవ రోజు)

## మంగళవారం, జనవరి 17, 2017

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ ఛైర్మన్: సభకి నమస్కారం. అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. ఇప్పుడు క్వశ్చన్ అవర్.

### I. ప్రశ్నోత్తరాలు

### స్త్రీ నిధి పథకం క్రింద వడ్డీ లేని రుణాలు

ప్రశ్న నెం.1694(142)

సర్వశ్రీ బలసాని లక్ష్మీనారాయణ, కర్నె ప్రభాకర్, ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) స్త్రీ నిధి పథకం క్రింద మహిళా స్వయం సహాయక బృందాలకు వడ్డీలేని రుణాలను మంజూరు చేసిన విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, ఆ పథకం క్రింద లబ్ధి పొందిన మహిళల వివరాలు ఏమిటి ?

(ఇ) తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత స్త్రీ నిధి పై ఖర్చు చేసిన మొత్తం పరిమాణం ఎంత?

గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ జూపల్లి కృష్ణారావు) :- (అ) అవునండీ.

(ఆ) మహిళల సంఖ్యా వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| సంవత్సరం | ఎస్‌హెచ్‌జిలు / మహిళల సంఖ్య |
|---|---|
| 2014-15 | 1,35,069 |
| | (3,37,673 మంది మహిళలు) |
| 2015-16 | 1,49,682 |
| (2015, డిసెంబరు వరకు) | (3,74,205 మంది మహిళలు) |

ఇ) తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వడ్డీలేని రుణాల నిమిత్తం స్త్రీ నిధి పథకం క్రింద ఖర్చు చేసిన మొత్తం పరిమాణం.

| సంవత్సరం | మొత్తం (రూ. కోట్లలో) |
|---|---|
| 2014-15 | 47.37 |
| 2015-16 | 69.17 |

శ్రీ బలసాని లక్ష్మీ నారాయణ : (స్థానిక సంస్థలు - ఖమ్మం) అధ్యక్షా, మన రాష్ట్రంలో స్వయం సహాయక గ్రూపులుగా ఏర్పడినటువంటి దాదాపు మూడు లక్షల డెబ్బైవేల మంది స్త్రీ నిధి ద్వారా వడ్డీరాయితీలు గానీ, వడ్డీలేని రుణాలు గానీ ప్రభుత్వం ద్వారా పొందడం జరుగుతోంది. దీనికి ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతున్నాను.

గత సంవత్సరం నుండి ప్రభుత్వ పరంగా వడ్డీలేని రుణాలు గానీ, రిబేటు పరంగా ఇవ్వాల్సిన రుణాలు గానీ దాదాపు రూ.38కోట్లు ఇవ్వాల్సి ఉన్నట్లుగా నాకున్న సమాచారం. కాబట్టి వారికి ఇవ్వవలసిన లేటు పేమెంట్‌గానీ, ప్రభుత్వం నుండి రావాల్సినటువంటి బకాయిలు గానీ ఎన్ని రోజుల్లో చెల్లిస్తుందో తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అభయహస్తం క్రింద చెల్లించాల్సిన నిధులు కూడా తొమ్మిది మాసాలుగా చెల్లించకుండా మొన్ననే విడుదల చేసినట్లుగా తెలిసింది. అలా కాకుండా ప్రతి మాసంలో చెల్లించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. స్వయం సహాయక సంఘాలు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రోత్సహించే కార్యక్రమాలు ప్రభుత్వం ఏమైనా చేస్తుందా అనే విషయాన్ని తెలియజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ః (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, ఉమ్మడి రాష్ట్రంలోనే ఉన్నటువంటి స్వయం సహాయక సంఘాలను ఇతర రాష్ట్రాల వారు కూడా అనుసరించేవారు. అలాంటిది ఇప్పుడు ఈ సంఘాలకి వడ్డీ సమయానికి రావడం లేదు. స్వయం సహాయక సంఘాలు వడ్డీల క్రింద తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించడం లేదు. ఎందుకంటే, రైతు రుణాల మాఫీ లాగా ఈ రుణాలు కూడా ప్రభుత్వం మాఫీ చేస్తుందనే ఆలోచనతో ఉండి ఎవరూ తిరిగి చెల్లించడం లేదు. కాబట్టి, స్వయం సహాయక సంఘాలు పొందిన రుణాలు తిరిగి సమయానికి చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు ః అధ్యక్షా, 2014-15 సంవత్సరంలో స్త్రీ నిధి బ్యాంక్ క్రింద రుణాలు గతంలో కంటే ఎక్కువ ఇవ్వడం జరిగింది. 2011లో స్త్రీ నిధి బ్యాంక్ అనేది స్వయం సహాయక సంఘాలతో ఫెడరేషన్ ఏర్పాటు చేయబడింది. అప్పటినుండి ఈ సంఘాల్లో ఉన్న సభ్యులకు క్యాటగిరి-1 క్రింది రూ.25వేలు, మైక్రో అండ్ టైనీ లోన్స్ క్రింద ఇరవై ఐదు వేల నుండి యాభై వేలు అలాగే ఇంకా కొందరికి యాభై వేల నుండి లక్ష రూపాయల వరకు లోన్స్ ఇవ్వడం జరుగుతోంది. అలాగే చిన్న, చిన్న వ్యాపారాలు కూడా చేసుకోడానికి లోన్స్ ఇవ్వడం జరుగుతోంది. దాంతోపాటు వడ్డీ రాయితీ కూడా ఇచ్చేటువంటి ఏర్పాటు చేస్తుంది ప్రభుత్వం.

స్త్రీ నిధి బ్యాంకుకు సంబంధించి మొత్తంగా 2.38లక్షల గ్రూపుల్లో ఉన్నటువంటి 13.71లక్షల మందికి ఇప్పటివరకు రూ.2,953కోట్లు లోన్స్ ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా 2014-15కి సంబంధించి 88,116 సంఘాల్లో ఉన్నటువంటి 3,36,900 మందికి రూ.703.29కోట్లు రుణాలు ఇవ్వడం జరిగింది. 2015-16కి సంబంధించి 1,26,832 సంఘాల్లో ఉన్నటువంటి 4,54,390 మందికి రూ.1148.37కోట్లు రుణాలు ఇవ్వడం జరిగింది. 2016-17కి సంబంధించి నిర్దేశించుకున్న లక్ష్యం రూ.1600కోట్లు అయినప్పటికీ ఇప్పటికే రూ.438.83కోట్లు ఇవ్వడం జరిగింది. కొంత డీమానిటైజేషన్ వల్ల నెమ్మదించింది. మిగతాది కూడా 31 మార్చి, 2017లోపు పూర్తి చేస్తామని మీద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాము.

మహిళా సంఘాల సభ్యులకి సంబంధించి, డైయిరీకి సంబంధించి, చిరు వ్యాపారులకి సంబంధించి అట్లాగే ఇంట్లో ఉండి పని చేసుకునే చిన్న, చిన్న పరిశ్రమలకి కూడా లోన్స్ ఇచ్చేటువంటి ప్రయత్నం చేస్తున్నాము. ఇప్పటివరకు 2014-15కు గానూ రూ.47.37కోట్లు, 2015-16కు గానూ రూ.69.17కోట్లు వడ్డీ చెల్లించడం జరిగింది. అలాగే రుణాలు పొందిన వారు తిరిగి within the timeలో చెల్లించిన వారికే రుణమాఫీ applicable ఉంటుంది. ఈ విషయం సంఘాల్లోని సభ్యులందరికీ కూడా తెలుసు. గతంలో మహిళా సమాఖ్యా వారికి బ్యాంకు లింకేజీ ద్వారా ఇస్తుండేది. ప్రస్తుతం కూడా అదే కొనసాగుతోంది.

రాష్ట్రంలో స్త్రీ నిధి బ్యాంకు ద్వారా ఇప్పటి వరకు ఇచ్చినటువంటి ఇంట్రెస్ట్ రూ.116.54కోట్లు. ఇంకా వడ్డీమాఫీకి సంబంధించి రూ.147కోట్లు చెల్లించాల్సి ఉంది. వీటిని కూడా త్వరలోనే ఇచ్చేటువంటి ఏర్పాటు చేస్తాము. ఇప్పటివరకు సంఘాల్లోని సభ్యులు 90శాతం వడ్డీమాఫీని పొందడం జరిగింది. కేవలం 10శాతం మాత్రమే delayed payments జరిగాయి.

గౌరవ సభ్యులు శ్రీ బలసాని లక్ష్మీనారాయణ అభయహస్తం గురించి మాట్లాడడం జరిగింది. ఈ అంశంపై గతంలో కూడా చెప్పడం జరిగింది. ఈ అంశంపై ఇంకో రూపంలో వస్తే సమాధానం మళ్లీ చెప్పడం జరుగుతుంది.

శ్రీ కర్నె ప్రభాకర్ః (నామినేటెడ్) అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు ఇచ్చినటువంటి సమాధానానికి పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నాను.

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ః (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, ఈ స్వయం సహాయక సంఘాల్లాగానే, స్త్రీ నిధి బ్యాంకు కూడా ఉంది. ఈ స్త్రీ నిధిలో దాదాపు రూ.1600కోట్లు ఉన్నాయి. కాబట్టి ఈ స్త్రీ నిధి ద్వారా వారికి కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొనే అవకాశం కల్పించి వారికి నెలకు రూ.5,000/- వచ్చేవిధంగా ఏర్పాటు చేస్తే వారికి కొంత ఆధారం చూపినట్లుగా ఉంటుంది. కాబట్టి, ఈ ఆలోచన ఏమైనా ప్రభుత్వం చేపడుతుందా అనేది తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు ః అధ్యక్షా, రూ.1600కోట్లు కాదు. రూ.2,290కోట్లు స్త్రీ నిధి ద్వారా సభ్యులకి రుణాలు ఇవ్వడం జరిగింది. చిరు వ్యాపారాలు చేసే వారికే కాకుండా, రామానంద ట్రస్టు ద్వారా కొన్ని సెంటర్స్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అట్లాగే ఈజిఎంఎం ద్వారా ప్రతి జిల్లా కేంద్రాల్లో మహిళల కొరకు నైపుణ్యా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతోంది. కాబట్టి, మనకు అందుబాటులో ఉన్నటువంటి అన్ని రంగాల ద్వారా మహిళలకి శిక్షణను ఇచ్చే కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ నైపుణ్యాన్ని పెంచే కార్యక్రమాలు రోజురోజుకి పెంచే కార్యక్రమాలు చేస్తాం తప్ప, తగ్గించే కార్యక్రమం చేయం.

మిస్టర్ ఛైర్మన్ః ప్రశ్న నెం.1591(143) సభ్యుడి కోరిక మేరకు వాయిదా వేయడమైనది.

## గండిపేట నుండి సూర్యాపేట వరకు గల మూసీనదిని శుభ్రపరచుట

ప్రశ్న నెం.1812(144)

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన సమాచార సాంకేతిక విజ్ఞాన, మున్సిపల్ పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) గండిపేట నుండి సూర్యాపేట వరకు మూసీ నది గర్భాన్ని శుద్ధి చేసే ప్రక్రియ కొనసాగుతున్న విషయం వాస్తవమేనా ?

(ఆ) అయితే, పురోగతి వివరాలేమిటి ?

(ఇ) అనేక రసాయన యూనిట్లు వాటి వ్యర్థాలను నేరుగా మూసీనది గర్భంలోకి విడుదల చేస్తున్న విషయం కూడా వాస్తవమేనా?

(ఈ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

గౌ. సమాచార సాంకేతిక విజ్ఞాన, మున్సిపల్ పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె. తారక రామారావు):- (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) లేదండీ.

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డిః (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, ప్రభుత్వానికి నేను చిన్న సూచన చేయదలచుకున్నాను. ఈ అంశంపై ఈ మధ్యనే లఘు చర్చలో భాగంగా కొన్ని విషయాలు మంత్రివర్యుల దృష్టికి తీసుకురావడం జరిగింది. దాదాపు 20, 30 ఫ్యాక్టరీల వేస్టేజంతా నేరుగా మూసీనదిలో కలుస్తుంది. రెండు కళాశాలల నుండి నాలుగు బృందాలుగా ఏర్పడి ఆ వేస్టేజంతా మూసీనదిలో కలవడం వల్ల కలిగే నష్టం విషయంలో స్టడీ చేసి బహుశా ఒక నివేదిక తయారు చేశారని అనుకుంటున్నాను. ఆ నివేదిక కూడా ప్రభుత్వానికి సమర్పించారని తెలిసింది. ఈ మూసి బెల్టు మొత్తంగా దాదాపు సూర్యాపేట వరకు కొంత పచ్చిగడ్డి మరియు వరి ధాన్యాన్ని పండిస్తున్నారు. ఆ పండిస్తున్న పచ్చిగడ్డిలో గానీ, వరి ధాన్యంలో గానీ లెడ్ కంటెంట్ 90శాతం పెరిగి పచ్చిగడ్డి తిన్నటువంటి గేదెల పాలు తీసుకోవడం వల్ల ప్రజలు అనేక రోగాలకు గురవుతున్నారు. ఆ పాలను కూడా పరీక్ష చేసి వాటి రిజల్ట్స్ కూడా ప్రభుత్వానికి అందించడం జరిగింది.

కాబట్టి, సత్వరమే కెమికల్ ఫ్యాక్టరీలను గుర్తించి వాటినుండి వచ్చే వేస్టేజంతా మూసినదిలో కలువకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలి. అట్లాగే మూసీ బెల్టులో పెరుగుతున్న పచ్చిగడ్డిని మరియు వరి ధాన్యాన్ని కూడా ప్రభుత్వం వైపునుండి పరీక్షలు చేయించి వాటి రిజల్ట్స్ తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): چیئرمین صاحب! آپ کے ذریعہ منسٹر صاحب سے گزارش ہے کہ ابھی ہمارے ممبر یادو ریڈی صاحب نے جو کہا کہ Musi river is very important for Hyderabad city, کیونکہ شہر سے گزر رہی ہے جو pollution بھی آ رہا ہے کیونکہ شہر حیدرآباد ایک dense city ہے اور موسی ندی پانے شہر میں سے جاری ہے تو اس لئے میرے آپ سے دو سوال ہیں۔ What happened to the beautification of the Musi river? آپ جانتے ہیں کہ پچھلی حکومت کے دور میں موسی کی ایک بجٹ چھوٹا سا کر کے دو ہزار کروڑ کا کام شروع کیا گیا تھا۔

ఆ పని ఎక్కడికి వచ్చింది? ఆ ప్రపోజల్ ఉందా? డ్రాప్ అయిందా తెలపాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఒకవేళ మూసీనదీ బ్యూటిఫికేషన్ చేసేదుంటే ఈ మూసీనదీ కాలుష్య సమస్యలు రావు. మూసినదీ వెంబడి ఎక్స్‌ప్రెస్-వే వేసి ఔటర్ రింగురోడ్డుకి కలుపుతామనే ప్రతిపాదనలు కూడా ఉన్నాయని ప్రభుత్వం గతంలో తెలిపింది. అలాగే హైదరాబాద్‌ని ప్రపంచ నగరంగా మారుస్తామని అంటుంది ప్రభుత్వం. కాబట్టి, దీనిపై ప్రభుత్వం వివరంగా జవాబు ఇస్తుందని ఆశిస్తున్నాను.

10.20 ఉ.

డా. యం. శ్రీనివాస్ రెడ్డి : (నామినేటెడ్) అధ్యక్షా, ఇంతకుముందు గౌరవ సభ్యులు శ్రీ కె.యాదవ రెడ్డి గారు చెప్పినట్లు, ఫ్యాక్టరీల నుండి వెలువడుతున్న రసాయనాలు మూసీ నదిలో కలిసి, అక్కడ పెరిగినటువంటి గడ్డిని ఆవులు గానీ, గేదెలు గానీ తినడం వల్ల అవి ఇచ్చిన పాలు తాగిన వారు వ్యాధుల బారిన పడుతున్నారు. కాబట్టి, భవిష్యత్తులో కొత్తగా ఏ ఫ్యాక్టరీకి అనుమతులు ఇచ్చినా Effluent Treatment Plant ఉంటేనే అనుమతులివ్వాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే ఇంతకుముందుగానే ఉన్నటువంటి ఫ్యాక్టరీలకి ఏ ఫ్యాక్టరీలకైతే Effluent Treatment Plants లేవో, వాటికి కూడా ఒక టైమ్ లిమిట్ పెట్టి, ఆ సమయంలో ఏర్పాటు చేసుకోండి లేదంటే ఫ్యాక్టరీలను మూసివేస్తామనే ఒక హెచ్చరిక చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. తారకరామారావుః అధ్యక్షా, గండిపేట నుండి సూర్యాపేట వరకు ఏదైతే మూసీ పరివాహక ప్రాంతం ఉందో ఆ ప్రాంతమంతా నీటిశుద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయా అని అడిగారు. దానికి నేను లేదు అని చెప్పాను. ఎందుకంటే, ఆ చివరి నుండి ఈ చివరి వరకు జరగడం లేదు. కాకపోతే, తెలంగాణ రాష్ట్రం పొల్యూషన్ కంట్రోల్

బోర్డు ఆధ్వర్యంలో ఒక ఎనిమిది ప్రాంతాల్లో మూసీ నదిలోని వాటర్ క్వాలిటీని మానిటర్ చేస్తున్నాము. అది ఎక్కడెక్కడా అంటే, గండిపేట, మూసారాంబాగ్, నాగోల్, ఫిర్జాదిగూడ, ప్రతాప్‌సింగారం, పిల్లాయిపల్లి, సూర్యాపేట రిజర్వాయర్, వాడపల్లి ఈ ఎనిమిది ప్రాంతాల్లో వాటర్ క్వాలిటీని ఎప్పటికప్పుడు చెక్ చేస్తున్నాము.

ఈ వాటర్ క్వాలిటి చెక్‌ను చూసినట్లయితే, గౌరవ సభ్యులు లేవదీసిన ఆందోళనలో కొంత వాస్తవం కూడా ఉంది. చాలాచోట్ల, ముఖ్యంగా ఈ కాలుష్య కారక పరిశ్రమలు ఏవైతే ఉన్నాయో వాటినుండి కాలుష్యాలు వెలువడుతున్నాయనే కంప్లయింట్స్ వచ్చినప్పుడు వాటిని గుర్తించి 2016వ సంవత్సరంలో ఒక ఎనిమిది కంపెనీలకి M/s Shiva Parvathi Power Coatings Ltd., Boyenpally, M/s Vivin Laboratories, Qutbullapur, M/s Sai Teja Drugs, Pochampally, Nalgonda District, M/s Deepak Nitrates, Jeedimetla, Rangareddy District, M/s Smilex Laboratories, Jeedimetla, M/s Hyderabad Chemicals Limited, Balanagar, M/s Vital Synthetic Laboratories, Dulapally, M/s Lofty Labs, Pasha Mailaram. ఈ ఎనిమిది కంపెనీలకు క్లోజర్ నోటీసులివ్వడం జరిగింది. దాంతోపాటుగా ఈమధ్య కాలంలోనే తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు కొన్ని కొత్త కార్యక్రమాలు కూడా చేపట్టడం జరిగింది. ముఖ్యంగా ఈ పొల్యూటెంట్స్ అంతా కూడా రాత్రిపూట డంపింగ్ జరుగుతోంది. దానిని అరికట్టేందుకు నైట్ పెట్రోలింగ్ టీమ్స్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. దాంతోపాటు ఈ పరిశ్రమలు ట్రీట్ చేసిన డిస్‌ఛార్జ్‌ను ఎక్కడైతే డంప్ చేయాలో అక్కడ కాకుండా ఈ effluent tankers ఎక్కడ పడితే అక్కడ డంప్ చేస్తున్నాయని సమాచారం ఉంది. దానిని అరికట్టేందుకు మనం జిపిఆర్ఎస్ సిస్టంను కూడా పెట్టాం. దాంతోపాటు ఆన్‌లైన్ మ్యానుఫెస్ట్ సిస్టమ్‌ని కూడా పెట్టాం. తద్వారా వీటిని నివారించే ప్రయత్నం చేస్తున్నాము.

అయినప్పటికీ కూడా గౌరవ ఎల్ఓపి గారు అడిగినట్లుగా మూసీనదిని తీసుకుంటే హైదరాబాద్‌లో 1400 ఎంఎల్‌డిల పైనా రోజూ సీవరేజ్ ఉత్పత్తి అవుతుంటే, ద్రవ్య వ్యర్థం ఉత్పత్తి అవుతుంటే అందులో 93శాతం ఆటోమెటిక్‌గా బై గ్రావిటీ మూసీలోకి వస్తుంది. ఈ 1400లకు గాను హైదరాబాద్‌లో ఉన్నటువంటి treatment plants సామర్థ్యం 670 ఎంఎల్‌డిలు. అదనంగా మరిన్ని sewerage treatment plantsని ఏర్పాటు చేయాలనే ప్రయత్నంలో ప్రభుత్వం ఉంది. గతంలో కూడా మూసీ సుందరీకరణ జరిగింది. అందులో భాగంగా హైకోర్టు దగ్గర ఒక రబ్బరు డ్యాం కట్టి నీరు నిలువ చేసే ప్రయత్నం చేశారు. కానీ, దురదృష్టం ఏమిటంటే ఆ నీటిని శుద్ధి చేయకపోవడం వల్ల అక్కడంతా దోమలు చేరిపోయాయి. ఆ ఉద్దేశ్యం మంచిదైనప్పటికీ ఆచరణలో బాగా లేకపోవడం వల్ల ఆ ప్రయత్నం విఫలమైంది.

అందుకనే ఒకవైపు ట్రీట్‌మెంట్ జరగాలి, ఇంకోవైపు మూసీ సుందరీకరణ జరగాలి. అదేరకంగా మూసీనది తీరం వెంబడి ఆక్రమణలు కూడా జరగకుండా కనెక్టివిటీ కూడా పెరిగే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు అవుటర్ రింగురోడ్డు వెస్ట్ నుండి ఈస్ట్ వరకు కలుపుతూ మూసీ తీరం వెంబడి ఒక ఎక్స్‌ప్రెస్ వే అని ఏదైతే చెప్పారో ఈ మూడింటిని కలుపుతూ ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయబోతున్నాము. దానిలో భాగంగా ఈ మూసీ బ్యూటిఫికేషన్, ఎక్స్‌ప్రెస్ వే, అదేరకంగా ట్రీట్‌మెంట్ మొత్తం కూడా దాని పరిధిలోకి తీసుకువచ్చి తొందరలోనే ఆ కార్యక్రమం చేయబోతున్నాము. కేవలం ట్రీట్‌మెంట్ ప్లాంట్లకే దాదాపు రూ.920కోట్లు అవసరం.

అదేరకంగా టాటా ప్రాజెక్ట్స్ అనే సంస్థ కూడా ఒకటి వచ్చింది. మన దగ్గర ఉన్న మూసీ లాంటి నాలా మాదిరిగా జైపూర్‌లోని అమనిషా నాలా ఒకటి ఉంది. దానిని టాటా ప్రాజెక్ట్స్ వారు టేకప్ చేశారు. అట్లాగే గుజరాత్‌లో సబర్మతి నదిని కూడా చేయడం జరిగింది. వీటన్నింటిని పరిశీలించి ఒక మంచి కార్యక్రమం చేయాలనే ఆలోచన ఉంది. పొల్యూషన్ విషయానికి వస్తే, గతంలో కూడా ఎనిమిది యూనిట్లను క్లోజ్ చేశాం. భవిష్యత్తులో కూడా ఇలాంటి సమాచారం ఏదైనా ఉంటే తప్పకుండా ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటాం.

హైదరాబాద్‌లోని పొల్యూటింగ్ పరిశ్రమలన్నింటినీ కూడా బయటకు తరలించే కార్యక్రమం కూడా మొదలైంది. దాదాపు వెయ్యికి పైగా పరిశ్రమలని బయటకు తరలించడానికి అనువైన స్థలాలు కూడా గుర్తించాం. తద్వారా కాలుష్య కారక పరిశ్రమలు ఉండకూడదనేదే ప్రభుత్వ అభిమతం. తద్వారా మూసీని కూడా ప్యూరిఫై చేసుకోడానికి అవకాశం ఉంటుందని గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

శ్రీ కర్నె ప్రభాకర్ : అధ్యక్షా, పురపాలక శాఖ వారి దగ్గరే ఉంది, పరిశ్రమల శాఖ కూడా వారే చూస్తున్నారు. కాబట్టి, ఒకటి మూసీ సుందరీకరణ మరొకటి, కాలుష్య కారకాలను రాకుండా చేయడం. మంత్రిగారి సమాధానంలోనేమో టాస్క్‌ఫోర్స్ వేస్తున్నామని ఉంది. మామూలుగా ఈ వ్యర్థాలంతా కూడా మూసీలో రాత్రి పూట వేస్తుంటారు. కాబట్టి, ఈ టాస్క్‌ఫోర్స్ కూడా ఎప్పటికీ ఒకే ప్రాంతంలో అదే అధికారులు ఉండకుండా ఇతర ప్రాంతాలకి మారుస్తూ

టాస్క్‌ఫోర్స్ అధికారులెవరు ఉంటున్నారనేది క్రింది స్థాయి వారికెవరికీ తెలియకుండా సీరియస్ మానిటరింగ్ ఉంటే తప్ప, దానిని అరికట్టే పరిస్థితి లేదు. Effluent Treatment Plant ఏదైతే ఉందో అది కూడా ఉండాలని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, night patrolling teams ఏవైతే ఉన్నాయో వాటిని ఏర్పాటు చేయడం జరుగుతుంది. అలాగే ఇందాక గౌరవ సభ్యులు ఎం.ఎస్. ప్రభాకర్ గారు చెప్పిన సలహాలో కొంత ఔచిత్యం ఉంది. తప్పకుండా సానుకూలంగా తీసుకుంటాము. అలాగే Effluent Treatment Plant ఏర్పాటు చేసే విషయంలో ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉంది. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసే ఫార్మాసిటి కంపెనీల విషయంలో కూడా zero liquidity discharge అనే కాన్సెప్ట్‌తో ముందుకు పోతున్నాము. గౌరవ సభ్యులు తెలియజేసిన చౌటుప్పల్ ప్రాంతంలో వెలువడే కాలుష్య కారకాల గురించి చెప్పారు. వాటి విషయంలో కూడా అక్కడున్నటువంటి పరిశ్రమలకు Effluent Treatment Plant ఏర్పాటు చేసుకోవాలని కాల పరిమితితో కూడిన నోటీసులిస్తాం.

## వ్యవసాయ ఎక్సెలెన్సీ కేంద్ర స్థాపన

ప్రశ్న నెం.1690(145)

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు, ఎం.ఎల్.సి.:– గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో వ్యవసాయ ప్రతిభా కేంద్రాన్ని ఏర్పాటు చేసే ఆలోచన ఏదైనా ఉన్నదా?

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి ?

(ఇ) సదరు కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి తీసుకున్న చర్యలేమిటి?

గౌ. వ్యవసాయ, సహకార, ఉద్యానవన, పట్టుపరిశ్రమ, విత్తన సంస్థ శాఖ మంత్రి (శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి):– (అ) అవునండీ.

(B)& ఇ) తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, 2 ప్రదేశాలలో ప్రతిభా కేంద్రాలను ఏర్పాటు చేయడం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభ చర్యలు చేపట్టింది. మేడ్చల్ జిల్లా, జీడిమెట్లలో ఒకటి, సిద్ధిపేట జిల్లా ములుగులో రెండవది.

రెండు ప్రాజెక్టులపై సవివరమైన నివేదికను సభాసమక్షంలో ఉండడమయింది.

### రాష్ట్రంలో ప్రతిభా కేంద్రం ఏర్పాటు వివరాలను చూపే పట్టికను సభా సమక్షంలో ఉంచడమయింది.

### (ప్రశ్న నెం.1690కు అనుబంధం)

### ప్రతిభా కేంద్రం ఏర్పాటు పై వివరాలు

1. మేడ్చల్ జిల్లా, జీడిమెట్ల వద్ద కూరగాయలు, పువ్వుల కోసం ప్రతిభా కేంద్రం :

(a) రూ.12.40కోట్ల వ్యయంతో 2014–15 సంవత్సరంలో మేడ్చల్ జిల్లా, జీడిమెట్ల వద్ద పళ్లు, కూరగాయలు, పువ్వుల కోసం తెలంగాణ ప్రభుత్వం ఒక ప్రతిభా కేంద్రాన్ని (సిఓఇ) చేపట్టింది.

(b) రైతులకు పాలిహౌజ్ సాగులో నిరూపిత సాంకేతికతలపై ప్రదర్శనలు, శిక్షణల కోసం సౌకర్యాలను కల్పించడం ఈ కేంద్రం ఉద్దేశం.

(c) సిఓఇ వద్ద అనుసరించే సాంకేతికత హర్యానా రాష్ట్రపు ఘరేండా సిఓఇ, రాష్ట్ర ఉద్యానవన విశ్వవిద్యాలయం/భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి/భారతీయ ఉద్యానవన పరిశోధన సంస్థ మద్ధతుతో దేశీయ/మెరుగుపరచిన సాంకేతికత ఉంటుంది.

2. సిద్దిపేట జిల్లా ములుగు వద్ద పళ్లు/కూరగాయల కోసం ప్రతిభా కేంద్రం రూ.11.00 కోట్ల వ్యయంతో 50 ఎకరాల విస్తీర్ణంలో సిద్ధిపేట జిల్లా ములుగు వద్ద పళ్లు/కూరగాయల కోసం తెలంగాణ ప్రభుత్వం ఒక ప్రతిభా కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నది.

**ప్రతిపాదిత కార్యకలాపాలు :**

(a) రైస్డ్ బెడ్స్, మల్చింగ్, సూక్ష్మ సేద్యం, ఫలదీకరణం, పందిరి నిర్వహణ, అధిక సాంద్రత, పంట కోతల పూర్వ నిర్వహణతోపాటు పళ్ల మొక్కలను నాటడం / శిక్షణల నిమిత్తం సాంకేతికతల ప్రమాణీకరణతో బహిరంగ క్షేత్రాలలో కమలాలు, జామ, దానిమ్మ, ఇతర పళ్ల పంటలు వంటి వాటిలో వైవిధ్య ప్రయోగాలు, మెరుగుపరిచిన ఉత్పత్తి విధానాలను ప్రదర్శించడం.

(b) రైతులకు తెగుళ్లు లేని, ఆరోగ్యకర పళ్లు, కూరగాయల నారు మొక్కల ఉత్పత్తి, సరఫరా కోసం ప్లగ్‌టైప్/షేడ్‌నెట్ నర్సరీ ఏర్పాటు. హరితహారం కార్యక్రమం క్రింద అవసరమున్న రైతులకు సంవత్సరానికి 80 లక్షల కూరగాయల మొక్కలను, సంవత్సరానికి 20 లక్షల పళ్ల మొక్కల ఉత్పత్తి సరఫరా.

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు : (స్థానిక సంస్థలు – హైదరాబాద్) అధ్యక్షా, జీడిమెట్లలో కబ్జాలో ఉన్నటువంటి 11ఎకరాల స్థలాన్ని కోర్టు ద్వారా ప్రభుత్వం స్వాధీనం చేసుకొని Centre of Excellence చేయడం చాలా సంతోషం. దీనికి నేను గౌరవ

ముఖ్యమంత్రి గారిని అభినందిస్తున్నాను. అదే దాన్ని మళ్లీ సిద్ధిపేటలో పెట్టడం అవసరం ఉందా అని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. దాని బదులు ఇంకేదైనా ప్యాడీ గానీ, రెడ్ గ్రాం గానీ, కాటన్ గానీ ఇటువంటి వాటి గురించి Centre of Excellency పెట్టాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నదా తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకి సంబంధించినది కాబట్టి, నిధులు కూడా రెగ్యులర్‌గా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అదేవిధంగా అధికారులకు కూడా విదేశాల్లో శిక్షణను ఇప్పించే కార్యక్రమం ప్రభుత్వం వద్ద ఏమైనా ఉన్నదా తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినటువంటి దానికి, శిక్షణ విషయంలో Asaragoud Lake Post, Bangalore లో Regional Horticulture పేరుమీద ఉన్నటువంటి ప్రాంతంలో ఈనెల 15వ తేదీ నుండి 19వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమాలు నడుస్తున్నాయి. గౌరవ సభ్యులు శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు గారు చెప్పినట్లుగా ప్రభుత్వం తరపున అన్ని జిల్లాల నుండి 385 మంది రైతులను అందులో ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ రైతులను మరియు తొమ్మిది మంది అధికారులను కలిపి మొత్తంగా 394మందిని మన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఖర్చుతో వారు exports visits ద్వారా వచ్చే లాభాలను నేర్చుకోడానికి పంపించడం జరిగింది. వారందరూ ఇప్పుడు పర్యటనలోనే ఉన్నారు.

జీడిమెట్లలో ప్రత్యేకంగా కూరగాయలు, పువ్వులకు మాత్రమే కొత్త టెక్నాలజీతో seedlings పెంచడానికోసం ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడ ఒకేసారి ఆరు లక్షల సీడ్స్ పెంచుకోవచ్చు. గౌరవ సభ్యులందరు కూడా మీ అనుమతితో ఒకరోజు అక్కడికి వచ్చి చూసి వస్తే బాగుంటుందని అనుకుంటున్నాను. ఈమధ్యనే కేంద్ర ప్రభుత్వ అధికారులు కూడా పర్యటించి ఇంత చక్కటి Centre of Excellency దేశంలో ఎక్కడా లేదని ప్రశంసించడం జరిగింది. అందులో ఏమేమి నిర్మించామంటే, High Tech Vegetable Nursery in an extent of 2,000 sq. meters, Natural Ventilator Poly House in an extent of 11,088 sq. meters, Walk-in Tunnels in an extent of 3,000 sq. meters, Poly Net House in an extent of 2,000 sq. meters, Shade net House in an extent of 2,000 sq. meters. అంటే పాలీ హౌస్ క్రింద రకరకాల పంటలు, రకరకాల పద్ధతుల ద్వారా పండించడం జరుగుతోంది. మొన్ననే అక్కడికి రైతులందరినీ పిలిపించాను. వారందరికి సబ్సిడీ పైనా టమాట విత్తనాలను పంచడం జరిగింది. గౌరవ సభ్యులు ఎం.ఎస్. ప్రభాకర్‌రావు గారు సిద్ధిపేట దగ్గరలోని ములుగు దగ్గర అవసరమా అని అడిగారు. ములుగు దగ్గర కేవలం పండ్ల కోసం ఏర్పాటు చేసుకున్నది. ములుగు ప్రాంతమంతా అటవీ ప్రాంతం కాబట్టి అక్కడ పండ్లకు సంబంధించి ఏర్పాటు చేయాలని అనుకున్నాము. అక్కడ ఐదు బోర్లు కూడా వేసుకోవడం జరిగింది. ఇంకా కొన్ని పనులు జరుగుతున్నాయి. త్వరలోనే అది కూడా ప్రారంభిస్తాము. మన రాష్ట్రంలో ఒక హెక్టారుకు సగటున 18.59 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అవుతోంది. అదేవిధంగా తమిళనాడులో చూసుకుంటే దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నటువంటిది ఒక హెక్టారుకి 30 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అవుతోంది. ఈ స్థాయికి పెరిగే విధంగా ఈయొక్క సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ పనిచేస్తాయి. రైతాంగం లాభసాటి దిశలో పరుగెత్తే విధంగా ఈ రెండు సెంటర్లు పనిచేస్తాయి. రైతు రాబోయే రోజుల్లో నాణ్యతతో కూడిన దిగుబడి పంటను పండించి మంచి ధరతో అమ్ముకోడానికి అవకాశం కల్పించే సెంటర్లు ఇవి.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ కేంద్రాల్ని రెండుచోట్ల కంటే అన్ని జిల్లాలకి విస్తరించే అవకాశం ఉందా అనేది తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇక్రిశాట్‌తో సంధానం చేసుకొని రాష్ట్రస్థాయిలో వ్యవసాయ శాఖ, మార్కెటింగ్, సాగునీటి శాఖతో ఒక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి రైతుకు అనుకూలంగా సంస్కరణలు చేయాలనేది మా తరపున ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి : గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి గారు చేసిన సూచన కూడా మంచి సూచన. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఈ రెండు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. అవసరాన్ని బట్టి వారు చెప్పినటువంటి సూచనను పరిశీలిస్తాము.

## సంపూర్ణ పారిశుద్ధ్య కార్యక్రమం

ప్రశ్న నెం.1823(146)

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) సంపూర్ణ పారిశుద్ధ్య కార్యక్రమం క్రింద తెలంగాణను బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా ?

(ఆ) అయితే, ఓడిఎఫ్‌గా ప్రకటించిన గ్రామాలు, మండలాలు, జిల్లాల సంఖ్య ఎంత ?

(ఇ) 2016-17 సంవత్సరానికి ఈ కార్యక్రమం కోసం బడ్జెట్ కేటాయింపులు, వ్యయం వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ జూపల్లి కృష్ణారావు):- (అ) అవునండీ.

(ఆ) ఓడిఎఫ్‌గా ప్రకటించిన గ్రామాల సంఖ్య : 1524

ఓడిఎఫ్‌గా ప్రకటించిన మండలాల సంఖ్య : 32.

ఓడిఎఫ్‌గా ప్రకటించిన జిల్లాల సంఖ్య : 0

(ఇ) ఆర్థిక సంవత్సర కార్య నిర్వహణ, నిధుల విడుదల : 2016-17 : ఆర్థిక సంవత్సరం.

| వరుస సంఖ్య | పథకం పేరు | బడ్జెట్ కేటాయింపు | చేసిన వ్యయం |
|---|---|---|---|
| 1. | ఎస్‌బిఎం(జి) | 323.75 | 122.17 |
| 2. | ఎంజిఎన్ఆర్ఇజిఎస్ | 360.00 | 84.56 |
| | మొత్తం | 683.75 | 206.73 |

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి : (పట్టభద్రుల నియోజకవర్గం - వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ) అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వ ఆదేశం ప్రకారం తెలంగాణ రాష్ట్రం అక్టోబర్ 2, 2019 వరకు బహిరంగ మల విసర్జన రహిత రాష్ట్రంగా ఉండాలనేది ఒక తీర్మానం. ఈ తీర్మానం చేసుకోవడం ఒకమంచి నిర్ణయం. 2016 మార్చి వరకు 44 గ్రామీణ ప్రాంతాల్లో 44లక్షల కుటుంబాలు ఉంటే, 32శాతంగా కేవలం 17లక్షల కుటుంబాలకు మాత్రమే మరుగుదొడ్లు ఉన్నాయి. ఇంకా 27 లక్షలకు లేవు. వీటిని మూడు సంవత్సరాల్లో అంటే, 2016-17 సంవత్సరాల్లో దాదాపు 11లక్షలు చేయాలని మిగిలినటువంటివి తదుపరి రెండు సంవత్సరాల్లో చేయాలనే నిర్ణయం తీసుకోబడింది. ఆ 11లక్షల మరుగుదొడ్లు నిర్మించడానికి కావాల్సినవి దరిదాపుగా రూ.1300కోట్లు, కానీ, మంత్రిగారు చెప్పిన సమాధానాన్ని చూసుకుంటే రూ.683కోట్లు. 11లక్షల మరుగుదొడ్లు నిర్మించాలనుకుంటే దానికి కావాల్సిన బడ్జెట్ ఇందులో లేదు. అలాగే ఆ రూ.683కోట్లలో వ్యయం చేసింది రూ.203కోట్లు. రాష్ట్రస్థాయిలో నిర్ణయం బాగానే ఉంది. జిల్లా స్థాయిలో అమలులో కొంత లోటు, పాట్లు ఉన్నాయి, క్షేత్ర స్థాయిలో ఇంకా ఇబ్బందులున్నాయి. క్షేత్ర స్థాయిలో మరుగుదొడ్లు నిర్మించడానికి రూ.12వేలు ఇస్తున్నాము. కానీ, అది మూడు దశల్లో ఇస్తున్నప్పుడు అనేక గ్రామాల్లో అనేకమంది సీరియస్‌గా తీసుకున్న చోట కొంత ముందుగా ఉన్నాము. అదృష్టవశాత్తు మన రాష్ట్రంలో మూడు నియోజకవర్గాలైన సిరిసిల్లా, సిద్ధిపేట, గజ్వేల్ పూర్తి చేసుకున్నాము. ఇంకొక నాలుగు నియోజకవర్గాలు అతి త్వరలో పూర్తి చేసుకోబోతున్నాము. వీటిని చూసి స్ఫూర్తి వస్తుందని అనుకుంటున్నాము. కానీ, లెక్కలు చూసుకున్నట్లయితే 2016-17 సంవత్సరంలో నిర్దేశించుకున్న వాటిని మనం పూర్తి చేసుకోగలుగుతామా? కావాల్సిన రూ.1300కోట్లను ఎట్లా పూర్తి చేసుకుంటాము? అయిన వాటికి కూడా NREGS వచ్చే నిధులు సరిగ్గా రావడం లేదు. కాబట్టి, క్షేత్ర స్థాయిలో అధికారులకి ఏదైనా ఖచ్చితమైన ఆదేశాలిచ్చి 2016-17 సంవత్సరంలో 11లక్షల మరుగుదొడ్లు నిర్మించాలని నిర్దేశించుకున్న విషయంలో ఎలాంటి చర్యలు చేపడుతుందో తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**10.40 ఉ.** శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, స్నానాల గదులు, మరుగుదొడ్ల నిర్మాణం గురించి పల్లా రాజేశ్వర్ రెడ్డిగారు చెప్పినట్లుగా వీటికి సంబంధించిన నిధులు తక్కువగా ఉన్నాయి, మరియు బిల్లుల చెల్లింపులో జాప్యం జరుగుతుంది. వీటి నిర్మాణం కోసం నిధులను ఇవ్వమంటే అధికారుల నుండి స్పందన లేదు. దీనికి కారణం ఏమిటంటే కేంద్రప్రభుత్వం నుండి నిధులు వచ్చాయి గానీ, రాష్ట్రప్రభుత్వం దగ్గర ఆగిపోతున్నాయి, కొన్ని బిల్లులు ట్రెజరీలో ఆగిపోతున్నాయి అనే కారణాలు చెబుతున్నారు. వీటి నిర్మాణాలు చేసుకునే వారు చాలా బీదవారు. వారికి డిపార్ట్‌మెంట్, అసిస్టెంట్ ఇంజనీర్, డెప్యూటీ అసిస్టెంట్ ఇంజనీర్, మొదలగు అధికారులు ఎవరో తెలియదు. అధికారులే అక్కడికి వెళ్లి ఇన్ని రోజులలో పూర్తి చేయడానికి కొంత సమయం ఇచ్చి, బిల్లుల చెల్లింపులు చేస్తే వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రభుత్వం దీని మీద ఒక యాక్షన్‌ప్లాన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ కర్నె ప్రభాకర్: అధ్యక్షా, ఇది చాలా చక్కటి పథకం. దీనిని సరిగ్గా అమలు చేయవలసిన బాధ్యత మా మీద ఉంది. కానీ దీనిలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. టాయిలెట్స్ నిర్మాణంలో రెండు రింగులు వేయించుకోవాలనే ప్రతిపాదన ఉంది. గుడిసెలలో, చిన్న ఇండ్లలో ఉండేవారు మాకు ఉండేందుకే స్థలం సరిపోవడం లేదు. రెండు రింగులకు స్థలం ఎక్కడ నుండి వస్తుందని అంటున్నారు. ఇది టెక్నికల్ సమస్య కాబట్టి పెద్ద సైజు అయినా పరవాలేదు ఒకటే రింగు వేయలనే ప్రతిపాదనను వీరు తెలియజేస్తున్నారు. ఆ దిశగా చర్యలు తీసుకుంటే తప్పకుండా సత్ఫలితాలనిస్తుందని, ఆ వైపుగా చర్యలు తీసుకునేటట్లుగా అధికారులను ఆదేశించి, గ్రామాలలో ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పూల రవీందర్: (ఉపాధ్యాయ నియోజకవర్గం – వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ) అధ్యక్షా, నేను రెండు గ్రామాలను దత్తత తీసుకొని ఆ గ్రామాలలో అక్షరాస్యత, ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల నిర్మాణం మొదలగు విషయాలకు సంబంధించి సర్పంచ్‌ల సహాయం తీసుకున్నాను. వీరి సహాయం తీసుకోవడం వలన 96 శాతం పని పూర్తి చేయగలిగాను. ఏ ప్రాంతాలలో అయితే ఇంకుడు గుంతలు, టాయిలెట్ల నిర్మాణం పూర్తి కాలేదో ఆ నియోజకవర్గానికి సంబంధించిన సర్పంచులను బాధ్యులుగా చేసినట్లైతే వాటి నిర్మాణం పూర్తి అవుతుందని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డిగారు అడిన ప్రశ్నకు సమాధానంగా రాష్ట్రంలో మొత్తం సుమారు 44 లక్షల మంది ఇళ్లు కలిగిన వారు ఉన్నారు. ఇందులో 25 శాతం ఇళ్లకు మరుగుదొడ్ల నిర్మాణం జరిగింది. సుమారు 27లక్షల ఇళ్లలో టాయిలెట్స్ నిర్మాణం జరగాలి. భారత ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం 2019, అక్టోబర్ నాటికి అనుకున్న లక్ష్యాన్ని పూర్తి చేయాలి. 'SBM', 'NREGA' ద్వారా నిర్మాణాలు పూర్తి చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందు ఉండే విధంగా ముందుకు సాగుతున్నాం. 2016—17వ సంవత్సరానికి సంబంధించి నిర్మాణాలు 10 లక్షలు, 2017—18లో 8 లక్షలు, 2018—19లో 8.39 లక్షల నిర్మాణాలను నిర్దేశించుకోవడం జరిగింది.

2016—17వ సంవత్సరంలో 7 లక్షల మరుగుదొడ్ల నిర్మాణం కోసం స్వచ్ఛభారత్ క్రింద GOIకు , 'NREGA' ద్వారా 3 లక్షల నిర్మాణాల కోసం ప్రతిపాదనలు పంపడం జరిగింది. వీటిలో 1.50లక్షల నిర్మాణాలు పూర్తి అయినాయి. 4 లక్షల మరుగుదొడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. రాష్ట్రంలో ఇప్పటివరకు ఈ నిర్మాణాల కోసం ఎంపిక చేసిన గ్రామాలు 1,387 వీటితోపాటుగా కరీంనగర్ జిల్లా సిరిసిల్లలో 4 మండలాలు, వేముల వాడ 5 మండలాలు, పెద్దపల్లి 6 మండలాలు, సిద్ధిపేటలో 3 మండలాలు, గజ్వేల్‌లో 6 మండలాలు, ఇల్లంత కుంట, బోయిన పల్లి మండలాలను ఎంపిక చేయడం జరిగింది. మెదక్ 4, హుజూరాబాద్ 4, సూర్యాపేటలో 4 మండలాలు ఎంపిక దశలో ఉన్నాయి. ఈ లక్ష్యాలను సాధించడానికి 1, 2 మాసాల నుండి మానీటరింగ్ చేస్తూ గడిచిన 15 రోజులలో 100 శాతం బిల్లులను చెల్లించడం జరిగింది. రాష్ట్ర ఖజానా నుండి నిధులను బ్యాంకులకు, పోస్టాఫీస్‌లకు పంపించడం జరిగింది. 80 శాతం వ్యక్తుల ఖాతాలకు కూడా క్రెడిట్ చేయడం జరిగింది.

'NREGA' ద్వారా పనులు చేసే వారందరికీ కూడా స్టేట్ లెవల్‌లో పేమెంట్ కాగానే 50 లక్షల మందికి సెల్‌ఫోన్ నెంబర్స్‌కి మెస్సేజ్‌లు పంపించే ఏర్పాట్లు చేస్తున్నాం. దీనిని ఇంకా త్వరితగతిన పూర్తి చేయడం కోసం గ్రామాలలో ఉన్నటువంటి మహిళా సమాఖ్య సంఘాల ద్వారా చేయించే ఏర్పాట్లు చేస్తున్నాము. అదే విధంగా గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో ఉండే ప్రజాప్రతినిధులను కూడా దీనిలో భాగస్వామ్యం చేస్తున్నాము. నిధుల కొరత లేకుండా స్త్రీ నిధి బ్యాంక్ ద్వారా అడ్వాన్స్‌గా రూ.200 కోట్లను గ్రామ, మండల సమాఖ్యలో ఉండే చిన్న సభ్యులకు అడ్వాన్స్‌గా ఇచ్చే ఏర్పాటు చేసి వాటి ద్వారా పూర్తి చేయించే ఏర్పాట్లు చేస్తున్నాము. దానితోపాటుగా రీ-యింబర్స్‌మెంట్ ఇచ్చే ఏర్పాట్లు కూడా చేస్తున్నాము. గతంలో పనులు కొంచెం నెమ్మదిగా అయిన మాట వాస్తవం. దీనిని 2018వ సంవత్సరం నాటికే పూర్తి చేయాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది.

అదే విధంగా షబ్బీర్ అలీగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా దీనిలో A.E, D.E.E.లు ఉండరు. గ్రామ స్థాయిలోనే 'NREGA' సిబ్బంది ద్వారా బిల్లులు చెల్లించే ఏర్పాట్లు ఉన్నాయి. ఇప్పుడు అడ్వాన్స్‌లు ఇవ్వడం జరిగింది కాబట్టి ఆ సమస్య కూడా తీరిపోతుంది.

అదే విధంగా సభ్యులు కర్నె ప్రభాకర్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా రెండు రింగులు వేయకపోతే భవిష్యత్‌లో చాలా ఇబ్బందులు ఎదురవుతాయి. స్థలం లేకపోవడం అనే కేసులు కేవలం 5 శాతం వరకు ఉండవచ్చు. దానికి ఇతరత్రా మార్గాలను ఆలోచిస్తున్నాము. ఈ మరుగుదొడ్ల నిర్మాణంతోపాటు ఇంకుడు గుంతల నిర్మాణాన్ని కూడా చేపడుతున్నాం. బాత్‌రూమ్, వంటగదులలోని నీరు ఇంకుడు గుంతలలోకి వచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నాము.

అదే విధంగా గౌరవ సభ్యులు పూల రవీందర్ గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా వారు చెప్పినది కూడా వాస్తవమే. రెగ్యులర్‌గా జిల్లాల్లో ఉండే ప్రజా ప్రతినిధులతో సమావేశాలను ఏర్పాటు చేస్తున్నాను. శాసన సభ, మండలి, ఇతర అధికారులందరినీ దీనిలో భాగస్వాములుగా చేసి, నిధుల కొరత లేకుండా ఈ కార్యక్రమాన్ని తొందరగా పూర్తి చేయాలని అనుకుంటున్నాము.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, నిధుల కొరత లేదు అంటున్నారు. బడ్జెట్‌లో వీటి నిర్మాణానికి రూ.323 కోట్లు కేటాయిస్తే, రూ.123 కోట్లను విడుదల చేసారు. అంటే మొత్తం 30శాతం నిధులను మాత్రమే విడుదల చేశారు. ఇంకా 70 శాతం నిధులను విడుదల చేయాలి. ఇంకా బడ్జెట్ రావడానికి 2 నెలలు మాత్రమే మిగిలి ఉంది. బ్రహ్మాండంగా చేసావు, 100 శాతం పనులు

అయిపోతున్నాయి అని చెప్పుకొని మీరు సంతోషపడుతున్నారు. మీరు ఇచ్చిన లెక్కల వివరాలలో చాలా తేడాలు ఉన్నాయని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కర్నె ప్రభాకర్‌: అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో 5 శాతం మాత్రమే స్థలం లేక ఇబ్బంది పడుతున్నారు, ఇతరత్రా మార్గాలను ఆలోచిస్తున్నాము అన్నారు. ఆ ఇతరత్రా మార్గాలను వివరించి అధికారులకు ఆదేశిస్తే వాటిని మేము అనుసరిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, గతంలో పనులు చాలా నెమ్మదిగా జరిగాయి, దానికి అనేక కారణాలు ఉన్నాయి. వచ్చే బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వ నిధుల ద్వారా, స్వచ్ఛ భారత్ ద్వారా, వీటన్నింటిని అనుసంధానం చేసి వారికి అడ్వాన్స్‌గా పేమెంట్ చేసాము. ఇక్కడ నిధుల కంటే కూడా గ్రామ, మండల, జిల్లా స్థాయి యంత్రాంగాన్ని, ప్రజా ప్రతినిధులను కూడా దీనిలో పాల్గొనేటట్లుగా చేసేటటువంటి పద్ధతి ద్వారా వెళితే నూటికి నూరు శాతం విజయం సాధిస్తామని తెలియజేస్తున్నాను.

అదే విధంగా ఒకే రింగు వేయడం అనేది టెక్నికల్‌గా సపోర్టు చేయదు. ఇతరత్రా మార్గాలు అంటే ఉదాహరణకు ఒక గ్రామంలో పది మంది ఉన్న ఇంట్లో కూడా టాయిలెట్లు లేవు. నేను స్వయంగా చూసాను. అందుకని ఒక రింగు కూడా వేయడానికి స్థలం లేకపోతే గవర్నమెంటు భూమిని గుర్తించి అక్కడ మరుగుదొడ్ల నిర్మాణం కావించి ఎవరికి వారికి హ్యాండోవర్ చేస్తున్నాము. ఈ పద్ధతిలో ద్వారా పథకాన్ని విజయవంతం చేయాలని, ఆ దిశ గా ముందుకు సాగుతున్నాము.

## రైతులకు పెట్టుబడి రాయితీ

ప్రశ్న నెం. 1418 (147)

సర్వశ్రీ కుచుకుళ్ల దామోదర్ రెడ్డి, మహమ్మద్ అలీ షబ్బీర్, ఎం. రంగారెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల రెడ్డి, ఎం.ఎల్.సి.లు.:- గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) గత 2 సంవత్సరాలుగా రాష్ట్రంలోని రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీని సరిగ్గా ఇవ్వడం లేదన్న విషయం వాస్తవమేనా?

(ఆ) ఇన్‌పుట్ సబ్సిడీ అందనందున రైతులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా?

(ఇ) ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి):- (అ) లేదండీ.

(ఆ) లేదండీ.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్‌: అధ్యక్షా, సుమారు 64 శాతం తెలంగాణ ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయం. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి వ్యవసాయంతోనే ముడిపడి ఉంది. మంత్రిగారు వ్యవసాయంతో ఆర్థికాభివృద్ధి ముడిపడి లేదు అంటున్నారు. 2015—16 సంవత్సరంలో 331 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించారు. దీనికి సంబంధించి దాదాపు రూ.3000 కోట్లను పంపించాలని కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తే వారు రూ.820 కోట్లను తెలంగాణ రాష్ట్రానికి ఇన్‌పుట్ సబ్సిడీగా పంపించడం జరిగింది. ఈ సొమ్ము దాదాపు 6 నెలల నుండి రాష్ట్ర ఖజానాలో ఉంది. కేంద్రప్రభుత్వం నుండి వచ్చిన నిధులను రైతులకు ఎందుకు పంచలేదు? ఏదన్నా అంటే గతంలో ఉన్న రూ.340 కోట్లను మేము పంపించాము అంటారు. మొత్తం రూ.1,018 కోట్లను మీరు రైతులకు పంచవలసి ఉంది. వీటిని ఎప్పుటి లోగా రైతులకు పంపిణీ చేస్తారో తెలపాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. రంగారెడ్డి (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, ఇంతకు ముందు కూడా ఇన్‌పుట్ సబ్సిడీ రూ.450 కోట్లు పాత గవర్నమెంటు ఇచ్చిన దానిని పంచడానికి, గవర్నర్ ద్వారా ఫైల్‌ను పెండింగ్‌లో ఉండేటట్లుగా చేసి ఒక సంవత్సరం వరకు దాని గురించే చెప్పారు. గత ప్రభుత్వం ఇవ్వలేదు, మేము వచ్చిన తరువాతనే ఇచ్చామని. ఇప్పుడు రెండున్నర సంవత్సరాలు అవుతున్నా ఒక్క రైతుకు కూడా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. 3000 మంది రైతులు చనిపోయిన తరువాత కూడా ఇంకా లేచి మాట్లాడుతున్నారు అధ్యక్షా. ప్రాణహిత దాకా అనేక ప్రాజెక్టులను కట్టింది మేము. మీరు గంపెడు మట్టి కూడా తీయలేదు. చెరువులలో చెట్లను తీసి సర్వం మేమే చేసామంటారు. మీరు చెప్పినట్లుగా చేస్తే రైతులు మంచిగా ఉండి మళ్లీ మీకే పట్టం కడతారు కదా? ఈనాడు 99 శాతం ప్రజలు సంతోషంగా లేరు.

**11.00 ఉ.** రైతులు సంతోషంగా లేరు. ప్రజల బాధలు వారికి అర్థం కావడం లేదు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించారా? కొత్త డ్యాంలు కట్టారా? ప్రజల పక్షాన మాట్లాడేందుకు మమ్మల్ని అనుమతించడం లేదు. మా వైపు నుండి సగం మందిని అధికార పార్టీలో కలుపుకున్నారు. ఇప్పటికైనా రైతుల పక్షాన కేంద్రానికి మన సమస్యలను నివేదించండి. కావాలంటే మమ్మల్ని కూడా

తీసుకువెళ్లండి. వెంటనే ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, ఒక ముఖ్యమైన అంశం గురించి మాట్లాడుతున్నప్పుడు అవసరమైతే దానికి ఎక్కువ సమయం కేటాయించండి. ఈ ఇన్‌పుట్ సబ్సిడి, పెట్టుబడి రాయితీ గురించి మేము అడిగిన ప్రశ్న అతి ముఖ్యమైనది. సభ్యుల ఆందోళన కూడా అర్థం చేసుకోవాలి. రైతాంగం కూడా మన వైపు చూస్తున్నది. 2016 Statistical Year Book ప్రకారం సాగు చాలా తగ్గింది. తరువాత నీతి అయోగ్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం రైతు సంస్కరణల విషయంలో మనం 9వ స్థానంలో ఉన్నాము. వరుస కరవులతో రైతులు ఇబ్బందిలో ఉన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తే రైతుకి కొంత ఉపశమనంగా ఉంటుంది. Disaster Management Report ఎంతవరకు వచ్చింది? వ్యవసాయ శాఖకు ఇతర శాఖలకు మధ్య సమన్వయ లోపం ఏదైనా ఉందా? అసలు ఆ Disaster Management Report ఏమని చెప్పింది? జిఓ 15 ప్రకారం వరి,జొన్న, సజ్జ, మైదలు, వేరుశనగ, పొద్దుతిరుగుడు, సోయాబీన్, ఆముదం ఇలాంటి పంటలన్నిటితో పాటు, కందులు, ఉలవలు, సెనగలు వంటి పంటల గురించి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీ ఎంత? రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఇచ్చింది? రైతులకు మేలు చేసే చర్యల విధానం గురించి చెబితే మేము సంతోషపడతాము. మంచి చేస్తే మంచి అంటాం. చెయ్యకపోతే కారణాలు చెప్పమని అడుగుతాం. మేము లేచి మాట్లాడుతుంటే అడ్డు తగలడం కాదు. మాకూ వచ్చు. మేము అన్నీ చూసి, వచ్చిన వాళ్లమేగాని దయచేసి రైతాంగాన్ని ఆదుకునే కార్యక్రమం ఏమిటి? Action Taken Report గురించి మాత్రమే మేము అడుగుతున్నాము.

రైతు సంస్కరణలు చేయవలసిన అవసరం ఉంది. ఇప్పటికీ రైతుల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. గతం గురించి మాట్లాడి ప్రయోజనం లేదు. ఇప్పుడు చెయ్యవలసిన బాధ్యత ప్రభుత్వానిది. రైతులు అన్నమో రామచంద్ర అనే పరిస్థితిలో ఉన్న నేపథ్యంలో, ఇన్‌పుట్ సబ్సిడీ వారికి చాలా అవసరం. కొత్తగా లోన్లు రాక, రైతులు ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి మంత్రిగారి రిప్లైలో ఎంత సబ్సిడీ ఇచ్చారు, ఇవ్వనట్లయితే ఎందుకు ఇవ్వలేదు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఇచ్చిన రిపోర్టు ఏమిటి, సమన్వయ లోపం ఎక్కడ ఉంది వంటి విషయాల గురించి చెబుతారని ఆశిస్తున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి: అధ్యక్షా, గౌరవ ఎల్ఓపిగారు, శ్రీ రంగారెడ్డిగారు మరియు శ్రీ సుధాకర్‌రెడ్డిగారు మాట్లాడుతూ ఇన్‌పుట్ సబ్సిడీ గురించి చెప్పారు. వాస్తవానికి 2015-16 ఖరీఫ్ సంవత్సరానికి సంబంధించిన ఇన్‌పుట్ సబ్సిడీ రూ.702 కోట్లు వివిధ జిల్లాల రైతులకు పంచడం జరుగుతుంది. గౌరవ సభ్యులు శ్రీ రంగారెడ్డిగారు ఇంతవరకు పంచలేదు అనేది అవాస్తవం. పంచుతున్నాము. It is under process. రైతుల బ్యాంకు ఖాతాల్లో ఆ డబ్బు జమ చేయడం జరుగుతుంది. దాదాపు 21.77 లక్షల మంది రైతులకు ఈ పంపిణీ కార్యక్రమం జరుగుతుంది.

తెలంగాణ ప్రభుత్వానికి రైతు పక్షపాత ప్రభుత్వం అనే పేరుంది. మరే ప్రభుత్వానికి ఇంత ఎక్కువ పేరు లేదని మనవి చేస్తున్నాను. గతంలో చూశాము. ఇప్పుడూ చూస్తున్నాము. ఏదన్నా మాట్లాడితే రంగారెడ్డిగారు పాతవన్నీ తవ్వుతున్నామంటారు. మీరు తవ్వుతుంటే, మేము కూడా తవ్వాల్సి వస్తుంది. ఇప్పటివరకు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత 36 లక్షల మంది రైతులకు రూ.1200 కోట్ల రూపాయలు సబ్సిడీ ఇచ్చాము. Year-wise details కూడా నా దగ్గర ఉన్నాయి. వారి హయాంలో ఇవ్వని రూ.480 కోట్లు కూడా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత విడుదల చేయడం జరిగింది. దాన్ని కూడా కలుపుకుని, నేటి వరకు రూ.1,264 కోట్లు ఇవ్వడం జరిగింది. అదే విధంగా గత రెండు సంవత్సరాల్లో సబ్సిడీ ఎవ్వరికీ ఇవ్వలేదనడం కూడా అవాస్తవం. 36.21 లక్షల మంది రైతులకు ఇచ్చామని మరొక్కసారి తెలియజేస్తున్నాను.

ప్రభుత్వం రూ.3,064 కోట్ల సహాయం కోరడం జరిగింది. అయితే కేంద్రం రూ.791 కోట్ల సహాయం మాత్రమే అందించింది. అది ఒక్క ఇన్‌పుట్ సబ్సిడీ మాత్రమే కాదు. Drinking water for rural, Drinking for Urban and Drinking for Metropolitan ఈ మూడూ ఉన్నాయి. మేము Drinking water for rural కొరకు రూ.555 కోట్లు అడిగితే, కేంద్రం నుండి రూ. 72 కోట్లు వచ్చాయి. Drinking water for Urban కొరకు రూ. 86 కోట్లు అడిగితే, రూ.9 కోట్లు ఇచ్చారు. Drinking water for Hyderabad Metropolitan కొరకు రూ.89 కోట్లు అడిగితే, రూ.6 కోట్లు ఇచ్చారు. అయినప్పటికీ గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల ప్రకారంగా ఆ సంవత్సరం తీవ్రంగా కరువు ఉన్నందున కేంద్ర ప్రభుత్వ నిధులతో ప్రమేయం లేకుండా, రాష్ట్ర ప్రభుత్వమే సుమారుగా రూ.550 కోట్ల నిధులు విడుదల చేసి, రాష్ట్రంలో ఎక్కడా నీటి కొరత లేకుండా చేసింది. కాబట్టి కేంద్రం మంజూరు చేసే నిధుల్లో ఒక్క ఇన్‌పుట్ సబ్సిడీయే కాదు, చాలా అంశాలు ఉంటాయి. ఇందులో పశువుల మేత కూడా ఉంటుంది. కేంద్రం నుండి మనకు ఈ విషయంలో ఒక్క రూపాయి కూడా అందలేదు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ద్వారా ఖర్చు పెట్టి పశుగ్రాసం,

తొట్లు వంటి వాటిని ఏర్పాటు చేసింది. ఈ ఇన్‌పుట్ సబ్సిడీ అన్ని జిల్లాలకు పంపడం జరిగింది. వాటి వివరాలు కూడా నా దగ్గర ఉన్నాయి. ఈ ప్రాసెస్‌ను ఇంకా వేగవంతం చేసి, రైతుల ఖాతాలో డబ్బుని జమ చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

గౌరవ సభ్యులు శ్రీ ఎం. రంగారెడ్డిగారు రైతులు తృప్తిగా లేరని చెప్పారు. ఒక విద్యార్థి కష్టపడి చదివి, పరీక్ష రాసినప్పుడే మంచి మార్కులు వస్తాయిగాని, కాపీ కొట్టి రాస్తే, మార్కులు రావు. కాపీ కొట్టినవాడు ఎప్పుడో ఒకసారి పట్టుబడతాడు. రైతులు తృప్తిగా ఉన్నారా, లేరా అనేది ప్రజలే తీర్పు చెబుతారు.

(అంతరాయం)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (మైకు లేకుండా): You are insulting farmer community. ఈ కంపేరిజన్ బాగోలేదు.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి: అధ్యక్షా, వారు తృప్తిగా లేరు అని చెప్పబట్టి, నేను ఈ ప్రస్తావన తీసుకువచ్చాను. తృప్తిగా ఉన్నారా, లేరా అనేది ఈ మధ్యన వచ్చిన తీర్పులే చెప్పాయి. కాబట్టి టిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పక్షపాత ప్రభుత్వం అని నేను మనవి చేస్తున్నాను. రైతులను ఆదుకోవడంలో ముఖ్యమంత్రిగారు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. రైతాంగం యొక్క బాధలు, కష్టాలలో రాష్ట్ర ప్రభుత్వం పాలు పంచుకుంటుది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, ఇది రైతులకు సంబంధించిన చాలా ముఖ్యమైన సమస్య. నేను ముందే చెప్పినాను. దాదాపు 70 శాతం మంది ప్రజలు మన రాష్ట్రంలో వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి పోయిన సంవత్సరానికి ఇన్‌పుట్ సబ్సిడీ వచ్చింది. ఎంత మంది రైతులకు దీనిని బ్యాంకుల ద్వారా పంపిణీ చేశారని మేము అడుగుతుంటే, మంత్రిగారు సూటిగా సమాధానం చెప్పకుండా, వెళ్తున్నది, పోతున్నది అంటున్నారు. రైతుల మీద చర్చ జరుగుతుంటే, కాపీ కొట్టడం గురించి మంత్రిగారు చెబుతున్నారు. రైతులు తృప్తిగా ఉండేటట్లు మీరు చెయ్యండి. నిన్న కూడా మెదక్ జిల్లాలో ముగ్గురు పిల్లలతో చెరువులో పడి, ఆత్మహత్య చేసుకున్నాడు. పేపర్లో వచ్చిన ఆ వార్త ప్రభుత్వానికి కనిపించడం లేదా? అంతా బాగుంది, బాగుంది అని చెప్పుకోవాలంటే అలాగే చెప్పుకోండి. మీ ఇష్టం.

(అంతరాయం)

నకల్ కొట్టారు అంటే రైతు డూప్లికేటా? రైతు దొంగతనం చేశాడా?

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి: అధ్యక్షా, ఎల్ఓపిగారు అడిగిన ప్రశ్నకు మరొకసారి చెబుతున్నాను. 2015-16 సంవత్సరానికి 21.77 లక్షల మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ పంపిణీ చేయడం జరిగింది. మాది రైతుల ప్రభుత్వం. మేము మాటల కోసం, గొప్పల కోసం చేయడం లేదు. పని కరెక్టుగా చేస్తున్నాము కాబట్టే, ప్రజల తీర్పు మా పక్షాన ఉందని చెప్పడమే నా ఉద్దేశ్యం. తెలంగాణ రైతాంగం పట్ల ఆ నాడు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి వహించి ఉంటే ఈ పరిస్థితి ఎందుకు ఉంటుంది? 2013లో కరవు వచ్చింది. చిత్తూరు, అనంతపురం జిల్లాలకు రూ.744 కోట్లు విడుదల చేస్తే, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలకు మాత్రం రూ. 13.73 కోట్లు మాత్రమే కరవు సహాయంగా విడుదల చేశారు. అలాగే 2012లో కరవు సందర్భంగా ఆంధ్రప్రాంతానికి రూ.1,122 కోట్లు విడుదల చేయగా, తెలంగాణకు రూ.123 కోట్లు విడుదల చేశారు.

(అంతరాయం)

వారు మాట్లాడేటప్పుడు నేను అడ్డం రాలేదు అధ్యక్షా. నీలం సైక్లోన్ వచ్చినప్పుడు రూ.27 కోట్లు తెలంగాణకు ఇచ్చారు. ఆంధ్ర ప్రాంతానికి రూ.400 కోట్లు ఇచ్చారు. జెల్ సైక్లోన్ వచ్చినప్పుడు 2010లో, ఆంధ్రప్రదేశ్‌కు రూ.417 కోట్లు ఇస్తే, తెలంగాణకు రూ.22 కోట్లు ఇచ్చారు. ఎవరి హయాంలో తెలంగాణకు న్యాయం జరిగిందో ఈ అంకెలు చెబుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందే తెలంగాణ రైతుల బాగు కోసం. వారి ప్రయోజనాల కోసం. రైతులకి ఏ కష్టం వచ్చినా ఈ ప్రభుత్వం ఆదుకోవడానికి సిద్ధంగా ఉంటుంది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, గత ప్రభుత్వం అని పదేపదే అంటున్నారు. అయ్యా గత ప్రభుత్వంలో అన్యాయం జరిగిందనే కదా మీరు, మేము తెలంగాణ రాష్ట్రం కొరకు పోరాడింది. గత ప్రభుత్వంలో చిత్తూరుకి ఎక్కువ డబ్బులు ఇచ్చారంటే, అప్పుడు ముఖ్యమంత్రి ఆ జిల్లా కాబట్టి ఆ విధంగా ఇచ్చారేమో. ఇప్పుడు మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఎర్రవల్లికి ఇవ్వడం లేదా? కాబట్టి ఆ ఒక్క ఎగ్జాంపుల్ ఇవ్వడం కరెక్టు కాదు. లఘు చర్చ పెట్టండి. మేము సిద్ధంగా ఉన్నాము.

మిస్టర్ చైర్మన్: ఆ అంశం పై లఘు చర్చ ఇదే సెషన్‌లో జరిగింది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, నేను ఏమంటున్నానంటే కేంద్ర ప్రభుత్వం 2016-17 ఖరీఫ్‌కి ఇచ్చిన సబ్సిడీ డబ్బుని రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని గౌరవ మంత్రిగారు చెప్పారు. కాని రైతులకు ఇప్పటి వరకు రాలేదు. రైతులకు ఆ డబ్బు ఇవ్వలేదు కాబట్టి, కాంగ్రెస్ పార్టీ నిరసన తెలుపుతూ, మేము వాకౌట్ చేస్తున్నాము.

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేయడం జరిగింది )

## వ్యవసాయ సంబంధిత కళాశాలల్లో రైతుల సంతానానికి రిజర్వేషన్లు

ప్రశ్న నెం.1762(148)

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రైతుల పిల్లలకు వ్యవసాయ పాలిటెక్నిక్, వ్యవసాయ కళాశాలలోని వ్యవసాయ, ఉద్యానవన కోర్సుల్లో ప్రవేశాలకు రిజర్వేషన్లు కల్పించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

(ఆ) అయితే, వ్యవసాయ, ఉద్యానవన విశ్వవిద్యాలయాలలో, పాలిటెక్నిక్ కళాశాలలో మొత్తం సీట్ల వివరాలు, గత మూడు సంవత్సరాలలో రైతుల పిల్లలకు రిజర్వు చేసిన సీట్ల సంఖ్య ఎంత?

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి):- (అ) అవునండీ. హైదరాబాదులోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం (PJTSAU), హైదరాబాద్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యానవన విశ్వవిద్యాలయంలో, యుజి కార్యక్రమాలన్నింటిలో రైతుల పిల్లలకు 40 శాతం మేరకు రిజర్వేషన్లను కల్పించడమయింది.

(వాకౌట్ చేసిన ప్రతిపక్ష సభ్యులు తిరిగి సభలోకి ప్రవేశించడం జరిగింది )

| వరుస సంఖ్య | కోర్సు పేరు | 2015-16 మొత్తం సీట్లు | 2015-16 40% చొప్పున రిజర్వు చేసిన సీట్లు | 2016-17 మొత్తం సీట్లు | 2016-17 40% చొప్పున రైతుకు రిజర్వు చేసిన సీట్లు |
|---|---|---|---|---|---|
| 1. | బి.ఎస్‌సి వ్యవసాయ (హెచ్ఓఎన్ఎస్) | 312 | 125 | 372 | 149 |
| 2. | బిఎస్‌సి ఉద్యానవన (హెచ్ఓఎన్ఎస్) | 100 | 40 | 150 | 60 |

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్: అధ్యక్షా, మన రాష్ట్రంలో కౌలు దార్లు కూడా ఉన్నారు. వారి పిల్లలకు ఈ వ్యవసాయ కళాశాలల్లో ఏమైనా రిజర్వేషన్లు కల్పిస్తున్నారా? అదే విధంగా వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలల్లో కూడా ఈ రిజర్వేషన్ పాటిస్తే మనం రైతులకు న్యాయం చేసినవాళ్లమవుతామని చెప్పి, మీ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ టి. భానుప్రసాదరావు: (స్థానికసంస్థలు – కరీంనగర్) అధ్యక్షా ఈ వ్యవసాయ కళాశాలల్లో రైతుల పిల్లలకు రిజర్వేషన్ కల్పిస్తున్నట్లు ఇప్పుడే మంత్రిగారు చెప్పారు. చాలా సంతోషం. అదే విధంగా అగ్రికల్చర్ డిపార్టుమెంట్‌లో పనిచేస్తున్న వారికి కూడా రిజర్వేషన్ సౌకర్యం ఉంది. కాని చాలా కాలంగా, గత కొన్ని సంవత్సరాలుగా ఆ డిపార్టుమెంట్‌లో పనిచేసే ఉద్యోగస్తులు తమ పిల్లల కొరకు అప్లై చేసుకున్నప్పటికీ, in-time లో వారి దరఖాస్తులు వ్యవసాయ యూనివర్శిటీకి రికమండ్ చేసి, పంపించకపోవడం వల్ల, ఆ సీట్లు ఖాళీగా ఉండిపోతున్నాయి. ఈ సంవత్సరం కూడా ఆ విధంగా అప్లై చేసుకున్నప్పటికీ, సకాలంలో వారి దరఖాస్తులు పంపకపోవడం వల్ల, సీట్లు ఖాళీగా ఉన్న మాట వాస్తవమేనా? జరిగిందేదో జరిగింది. నేను కూడా వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారులతో మాట్లాడ్డం జరిగింది. రాబోయే రోజుల్లో సకాలంలో వారి దరఖాస్తులను యూనివర్శిటీకి పంపించే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బలసాని లక్ష్మీ నారాయణ: అధ్యక్షా, మా ఖమ్మం జిల్లా అశ్వారావుపేటలో వ్యవసాయ కళాశాల ఉంది. మా నియోజక వర్గ ప్రాంతంలో ఎక్కువగా పండ్ల తోటలు ఉంటాయి. మామిడి, కొబ్బరి, పనస, పామ్ ఆయిల్, జీడి తోటలు ఇవన్నీ ఉన్నాయి. ఎప్పటినుండో ప్రత్యేకంగా ఒక హార్టికల్చర్ కళాశాల కావాలని అడుగుతున్నాము. మన వ్యవసాయ శాఖ మంత్రిగారు కూడా అక్కడి అవసరాలు స్వయంగా చూశారు. హార్టికల్చర్‌కు సంబంధించి పి.జి. కోర్సులు ఏర్పాటు చేసే ఆలోచన ఏమైనా ఉందా అని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఉంటే ఈ ప్రతిపాదన ఎప్పుడు కార్యరూపం దాలుస్తుందో తెలుపవలసిందిగా కోరుతున్నాను.

**11.20 ఉ.** శ్రీ పూల రవీందర్: అధ్యక్షా, గ్రామాలలో సన్నకారు, చిన్న కారు రైతుల పిల్లలు, రైతు కూలీల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎంతోమంది బీద వాళ్లపిల్లలు, యస్సీ, యస్టీ, బిసి మైనారిటీల పిల్లలు చదువుతున్నారు. ఈ పిల్లలకు వ్యవసాయ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలల్లో 50శాతం రిజర్వేషన్ కల్పించినట్లయితే బాగుంటుందని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి: అధ్యక్షా, ఈ రిజర్వేషన్ సిస్టం 1986-87 నుంచి అమల్లో ఉంది. అప్పుడు 25శాతం ఉండేది, దాన్ని ఇప్పుడు 40శాతానికి పెంచారు. గౌరవ సభ్యులు గంగాధర్

గౌడుగారు మాట్లాడుతూ – కౌలు రైతుల పిల్లలకు కూడా రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ఈ కళాశాలల్లో అడ్మిషన్స్‌కి సంబంధించిన రూల్స్‌లో ఏముందంటే – ఏ విద్యార్థికైతే సీటు ఇవ్వబోతున్నారో ఆ విద్యార్థి తల్లిదండ్రుల పేరున కనీసం మూడెకరాల భూమి ఉండాలి. ఆ విద్యార్థి తాత పేరుమీదో, లేక ముత్తాత పేరు మీదనో ఉంటే కుదరదు. కేవలం తల్లి పేరు మీద కానీ, తండ్రి పేరు మీద కానీ మూడెకరాల భూమి ఉండి, తహశీల్దారు నుంచి ఆమేరకు సర్టిఫికేటు తీసుకొస్తే, అటువంటి పిల్లలకు అడ్మిషన్స్‌లో 40 శాతం రిజర్వేషన్ కల్పిస్తారు. ఇకపోతే – పాలిటెక్నికల్ కాలేజీలలో వ్యవసాయ కోర్సులకు సంబంధించిన అడ్మిషన్స్ కేవలం గ్రామీణ ప్రాంతాలలో చదివే పిల్లలకు మాత్రమే ఇస్తారు.

గౌరవ సభ్యులు భానుప్రసాదరావు గారు – వ్యవసాయ శాఖలో పని చేస్తున్న ఉద్యోగుల పిల్లలకి అడ్మిషన్స్‌లో కోటా గురించి అడిగారు. ఒకవేళ అటువంటి దరఖాస్తులు పెండింగులో ఉంటే పరిశీలిస్తాం, ఎలాగూ ఈ సంవత్సరం అయిపోయింది కాబట్టి వచ్చే సంవత్సరం ఖచ్చితంగా ఆవిషయాన్ని పరిశీలిస్తాం. బలసాని లక్ష్మీనారాయణ గారు హార్టికల్చర్‌లో పిజి కోర్సు గురించి అడిగారు. ఇది వరకే ఆ ప్రతిపాదన వచ్చింది, ప్రస్తుతం అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. పూల రవీందర్‌గారు మాట్లాడుతూ – ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన రైతులు, రైతు కూలీల పిల్లలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ఒక విద్యార్థి బియస్సీ(అగ్రికల్చర్) కానీ, బియస్సీ(హార్టికల్చర్) గానీ చదవాలనుకుంటే, ఒకటి నుంచి పన్నెండో తరగతి వరకు కనీసం నాలుగు సంవత్సరాలు నాన్‌మున్సిపాలిటీ ఏరియాలో చదివి ఉండాలి. అవిధంగా ఉంటేనే అడ్మిషన్స్‌కి ఎలిజిబిలిటి వస్తుంది. ఈవిధమైన కండిషన్స్ ఉన్నాయి. వాటి ప్రకారంగా రైతుల కోటా క్రింద ఆ పిల్లలకి 40శాతం రిజర్వేషన్ కల్పించడం జరుగుతోంది.

## హైదరాబాద్ నగరంలో ఆకాశ మార్గాలు మరియు ఫ్లై ఓవర్లు

ప్రశ్న నెం.1498 (149)

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎం.ఎల్.సి.:– గౌరవనీయులైన సమాచారం సాంకేతిక విజ్ఞాన, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) హైదరాబాదు నగరంలోని వివిధ ప్రాంతాలలో స్కైవేలు, ఫ్లైఓవర్లను నిర్మించాలని ప్రతిపాదించడమయిందా?

(ఆ) అయితే, ఈ విషయంలో రూపొందించిన డిపిఆర్‌ల వివరాలేమిటి?

ఇ) ఇప్పటి వరకు తీసుకున్న చర్యలేమిటి? ఎప్పటిలోగా వాటిని పూర్తి చేయడమవుతుంది?

గౌ. సమాచారం సాంకేతిక విజ్ఞాన, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె. తారక రామారావు):– (అ) అవునండీ.

(ఆ&ఇ) వివరాలను తెలియజేసే వివరణను సభా సమక్షంలో ఉంచడమయింది.

శాసనపరిషత్తు ప్రశ్న నెం. 1498 (బి సి) ఖండాలకు సమాధానం

స్కైవేస్, ప్రధాన కారిడార్లు, ప్రధాన రోడ్లు, గ్రేడు సపరేటర్లు / ఫ్లై ఓవర్‌లు ఉన్న గ్రేటర్ హైదరాబాద్‌కి సంబంధించి వ్యూహాత్మక రోడ్డు అభివృద్ధి కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యత ప్రాజెక్టుగా చేపట్టడమయింది. వివిధ ప్యాకేజీలలో ఇపిసి విధానంపై పనులను అమలు చేయుటకు అనుమతినిస్తూ, ఐదు ప్యాకేజిలతో 1వ దశలో ఫ్లై ఓవర్‌లు/జంక్షన్‌ల కోసం రూ.2631.00 కోట్ల మొత్తానికి ప్రభుత్వం 08-09-2015 తేదీ గల ఎంఎ యుడి శాఖ జిఓఎంఎస్ నెం.121 ద్వారా పరిపాలక మంజూరును ఇచ్చింది. ఐదు ప్యాకేజీల కోసం అంతర్జాతీయ పోటీ బిడ్డింగ్‌పై 18-09-2015 తేదీగల టెండర్ నోటీసు ద్వారా ఇపిసి టెండర్లను పిలువడమయింది.

ఎస్ఆర్‌డిపి 1వ దశ క్రింద ప్రతిపాదించిన పనుల జాబితా :

| వరుస సంఖ్య | కారిడార్ పేరు | ప్రాజెక్టు వ్యయం (రూ.కోట్లలో) | డిపిఆర్ (ఏజెన్సీ) | ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు ఎప్పటిలోగా వీటిని నిర్మించడమవుతుంది |
|---|---|---|---|---|
| 1వ దశ | | | | |
| 1వ ప్యాకేజీ | | | | |
| 1. | కెబిఆర్ పార్క్ ప్రవేశ జంక్షన్ | | | 31-3-2018 తేదీలోగా పూర్తి |
| 2. | మహారాజ అగ్రసేన్ జంక్షన్ | | | చేయాలని 2-4-2016 తేదీన |
| | (రోడ్డు నెం. 12 జంక్షన్) | | | (కెబిఆర్ పార్క్ ప్రవేశ జంక్షన్ |
| 3. | క్యాన్సర్ ఆసుపత్రి జంక్షన్ | | మెస్సర్స్ | మహారాజ అగ్రసేన్ జంక్షన్, |
| | (రోడ్డు నెం. 10 జంక్షన్) | | ఎల్ఇఎ | ఫిలింనగర్, రోడ్డు నెం4 5జంక్షన్) |
| | | 586 | అసోసియేట్స్ | మెసర్స్ ఎం. వెంకటరావు |
| 4. | ఫిలింనగర్ | | | ఇన్‌ఫ్రా ప్రాజెక్టులు |
| 5. | రోడ్డు నెం. 45 జంక్షన్ | | | లిమిటెడ్‌తో ఒప్పందం |
| 6. | జూబ్లిహిల్స్ చెక్‌పోస్ట్ జంక్షన్ | | | కుదుర్చుకోవడమయింది. |
| | (IIవ ఐచ్ఛికం) | | | |
| | రోడ్డు, పాదచారుల సౌకర్యాల | | | |
| | విస్తరణ ప్రత్యేకమైన బస్‌బేలు, | | | క్యాన్సర్ ఆసుపత్రి, జూబ్లి |
| | వినియోగ డక్ట్‌లతో జాగింగ్ ట్రాక్ | | | హిల్స్ చెక్‌పోస్ట్ జంక్షన్ కోసం |
| | | | | ఎల్ఒఎలను జారీ చేయలేదు |

2వ ప్యాకేజీ

| | | | | |
|---|---|---|---|---|
| 7. | ఎల్.బి.నగర్ జంక్షన్ | | మెసర్స్ హెచ్‌బిఎస్ | 31-3-2018 తేదీలోగా పూర్తి |
| 8. | చింతలకుంట చెక్‌పోస్ట్ జంక్షన్ | 448 | కన్సల్టెంట్స్ | చేయాలని మెసర్స్ బిఎస్‌సిపి |
| 9. | బైరామల్‌గూడ జంక్షన్ | | ప్రయివేటు లిమిటెడ్ | ఎల్ తో 2-4-2016 తేదీన |
| 10. | ఇన్నర్‌రింగ్‌రోడ్డుపై కామినేని ఆసుపత్రి జంక్షన్ | | | ఒప్పందం కుదుర్చుకోవడమయింది. |

3వ ప్యాకేజీ

| | | | | |
|---|---|---|---|---|
| 11. | రసూల్‌పూరా | 64 | మెసర్స్ హెచ్‌బిఎస్ | టెండర్లను తిరిగి పిలవాలి. |
| 12. | ఉప్పల్ | 247 | కన్సల్టెంట్స్ ప్రయివేటు లిమిటెడ్ | |

4వ ప్యాకేజీ

| | | | | |
|---|---|---|---|---|
| 13. | బయోడైవర్సిటీ పార్క్ జంక్షన్ | 86 | మెసర్స్ ఎల్ఇఎ | 31-3-2018 తేదీలోగా పూర్తి |
| 14. | అయ్యప్ప సొసైటీ జంక్షన్ | 28 | అసోసియేట్స్ | చేయాలని 2-4-2016 తేదీన |
| 15. | రాజీవ్ గాంధీ విగ్రహ జంక్షన్ | 90 | | మెసర్స్ ఎం.వెంకటరావు ఇన్‌ఫ్రా |
| 16. | మైండ్ స్పేస్ | 175 | | ప్రాజెక్టులు లిమిటెడ్‌తో ఒప్పందం కుదుర్చుకోవడమయింది. మైండ్ స్పేస్ జంక్షన్, బయో డైవర్సిటి జంక్షన్‌లో సర్వీసు రోడ్లను వేయడం జరుగుతున్నది. |

5వ ప్యాకేజీ

| | | | | |
|---|---|---|---|---|
| 17. | బహదూర్‌పురా | 69 | మెసర్స్ హెచ్‌బిఎస్ | ఒప్పందం ఇంకా |
| 18. | ఓవైసీ ఆసుపత్రి | 63 | కన్సల్టెంట్స్ ప్రయివేటు లిమిటెడ్ | కుదుర్చుకోలేదు. 31-3-2018 తేదీలోగా పూర్తి చేయాలని మెసర్స్ బిఎస్‌సిపిఎల్‌తో 2-4-2016న ఒప్పందం కుదుర్చుకోవడమయింది |

| | | | | |
|---|---|---|---|---|
| 19. | ఆబిడ్స్ జిపిఓ నుండి చాదర్‌ఘాట్ మలక్‌పేట | 550 | | డిపిఆర్‌ను రూపొందించడమవుతున్నది. |
| 20. | సైబర్ టవర్స్ జంక్షన్ - ఎలివేటెడ్ రోటరీ కమ్ గ్రేడ్ సపరేటర్ | 225 | | |
| | మొత్తం వ్యయం (రూ.కోట్లలో) | 2631 | | |

ఎస్ఆర్‌డిపి II, III, IV వ దశల క్రింద ప్రతిపాదించిన పనుల జాబితా

IIవ దశ

| | | | | |
|---|---|---|---|---|
| 1. | స్కైవేగా మూసినది వెంబడి (ఒఆర్ఆర్ తూర్పు-ఒఆర్ఆర్ పడమర) తూర్పు, పడమర కారిడార్ యొక్క సమగ్ర అభివృద్ధి కోసం సాధ్యాసాధ్యతల నివేదికను రూపొందించడం కోసం కన్సల్టెన్సీ సేవలు | 5916 | మెసర్స్ ఎస్‌టియుపి కన్సల్టెంట్స్ | డిపిఆర్‌ను ఆమోదించడమయింది. |
| 2. | దుర్గం చెరువు వద్ద కేబుల్ స్టేయిడ్ వంతెన | 184 | మెసర్స్ ఎస్‌టియుపి కన్సల్టెంట్స్ | టెండరును ఆమోదించే దశ |
| 3. | నర్సాపూర్ X రోడ్డు | 387 | మెసర్స్ ఎస్‌టియుపి కన్సల్టెంట్స్ | హెచ్ఎండిఎ శాఖ చేపట్టాల్సి వుంది. |
| | మొత్తం వ్యయం (రూ.కోట్లలో) | 6487 | | |

IIIవ దశ

| | | | | |
|---|---|---|---|---|
| 1. | ఎన్ఎఫ్‌సిఎల్ - మాసబ్ ట్యాంక్ - మెహిదీపట్నం - రేతిబౌలి - గచ్చిబౌలి ఒఆర్ఆర్ - కొత్తగూడ - ఆల్విన్ క్రాస్‌రోడ్డు మియాపూర్ | 900 | మెసర్స్ ఎస్‌టియుపి కన్సల్టెంట్స్ | డిపిఆర్‌ను ఖరారు చేయాల్సి ఉంది. |
| 2. | ఆల్విన్ క్రాస్ రోడ్డు మియాపూర్ - బిహెచ్ఇఎల్ - పటాన్‌చెరువు | 650 | మెసర్స్ ఎస్‌టియుపి కన్సల్టెంట్స్ | డిపిఆర్‌ను రూపొందించడమవుతున్నది. |
| 3. | హబ్సిగూడ - నాచారం - మల్లాపూర్ - ఎన్ఎఫ్‌సి - ఇసిఐఎల్ | 400 | మెసర్స్ ఎస్‌టియుపి కన్సల్టెంట్స్ | తుది సాధ్యాసాధ్యతల నివేదికను సమర్పించడమయింది. సదరు నివేదికను పరిశీలించడమవుతున్నది. |
| 4. | ఎల్.బి.నగర్-ఓవైసి ఆసుపత్రి - చంద్రాయణగుట్ట - ఆరాంఘర్ | 650 | మెసర్స్ ఎస్‌టియుపి కన్సల్టెంట్స్ | తుది సాధ్యాసాధ్యతల నివేదికను సమర్పించడమయింది. సదరు నివేదికను పరిశీలించడమవుతున్నది. |
| 5. | కొత్తగూడ జంక్షన్-హైటెక్ సిటి - మాదాపూర్ - రోడ్డు నెం.36 - జూబ్లిహిల్స్ చెక్‌పోస్ట్ | 400 | మెసర్స్ ఎల్ & టి | డిపిఆర్‌ను రూపొందించడమవుతున్నది. |

| | | | | |
|---|---|---|---|---|
| 6. | ఎన్ఎఫ్‌సిఎల్ నుండి దుర్గం చెరువు | 625 | మెసర్స్ ఎల్ఇఎ అసోసియేట్స్ | ప్రాథమిక ప్రాజెక్టు నివేదికను సమర్పించడమయింది, సదరు నివేదికను పరిశీలించడమవు-తున్నది. |
| | మొత్తం వ్యయం (రూ. కోట్లలో) | 3625 | | |

IVవ దశ

| | | | | |
|---|---|---|---|---|
| 1. | సంగీత్ జంక్షన్ - ఉప్పల్ - ఎల్‌బినగర్ x రోడ్డులు | 500 | మెసర్స్ ఎఇసిఒఎం ఏషియన్ కంపెనీ లిమిటెడ్ | తుది సాధ్యాసాధ్యతల నివేదికను సమర్పించడమయింది. సదరు నివేదికను పరిశీలించడమవుతున్నది. |
| 2. | సచివాలయ - అంబేద్కర్ విగ్రహం - లిబర్టీ - బషీర్‌బాగ్ - జీపిఒ - అఫ్జల్‌గంజ్ | 500 | మెసర్స్ ఎస్‌టియుపి కన్సల్టెంట్స్ ప్రయివేట్ లిమిటెడ్ | ముసాయిదా సాధ్యాసాధ్యతల నివేదికను సమర్పించడమయింది. సదరు నివేదికను పరిశీలించడమవుతున్నది. |
| 3. | పెద్ద అంబర్‌పేట్ ఒఆర్‌ఆర్ - హయత్‌నగర్ - ఎల్‌బి నగర్ x రోడ్డు | 600 | మెసర్స్ ఎఇసిఒఎం ఏషియన్ కంపెనీ లిమిటెడ్. | తుది సాధ్యాసాధ్యతల నివేదికను సమర్పించడమయింది. సదరు నివేదిక పరిశీలనలో ఉన్నది. |
| 4. | ఆరాంఘర్ - బహదూర్‌పురా - ముస్లింజంగ్ బ్రిడ్జి | 400 | మెసర్స్ సిఇ టెస్టింగ్ కంపెనీ ప్రయివేట్ లిమిటెడ్. | ముసాయిదా సాధ్యాసాధ్యతల నివేదికను సమర్పించడమయింది. సదరు నివేదిక పరిశీలనలో ఉన్నది. |
| 5. | ఎన్ఎఫ్‌సిఎల్ జంక్షన్ - పంజాగుట్ట - బేగంపేట్ - హరిహర కళాభవన్ - సంగీత్ జంక్షన్ | 800 | మెసర్స్ సిఇ టెస్టింగ్ కంపెనీ లిమిటెడ్ | ముసాయిదా సాధ్యాసాధ్యతల నివేదికను సమర్పించడమయింది. (ప్రతిపాదనలు ఇంకా ఖరారు కావల్సి ఉన్నాయి). |
| 6. | తార్నాక - మౌలాలి - ఇసిఐఎల్ x రోడ్డు - దమ్మాయిగూడ | 500 | మెసర్స్ ఎఇసిఒఎం ఏషియల్ కంపెనీ లిమిటెడ్ | డిపిఆర్‌ను రూపొందించడమవుతున్నది. |
| 7. | ఇసిఐఎల్ x రోడ్డు - నేరేడ్‌మెట్ - తిరుమలగిరి x రోడ్డు | 300 | మెసర్స్ ఆర్వీ అసోసియేట్స్ | డిపిఆర్‌ను రూపొందించడమవుతున్నది |
| 8. | జెబిఎస్ - ఆర్‌పి రోడ్ - నెక్లెస్‌రోడ్డు - సచివాలయం - లక్డీకాపూల్ - మాసాబ్‌ట్యాంక్ జంక్షన్ | 1200 | మెసర్స్ సిఇ టెస్టింగ్ కంపెనీ ప్రయివేట్ లిమిటెడ్ | ముసాయిదా సాధ్యాసాధ్యతల నివేదికను సమర్పించడమయింది (ప్రతిపాదనలు ఇంకా ఖరారు కావల్సి ఉన్నాయి) |
| 9. | నల్గొండ x రోడ్డు - సైదాబాద్ - ఐఎస్‌సదన్ - ఒవైసీ జంక్షన్ | 300 | మెసర్స్ ఎస్‌టియుపి కన్సల్టెంట్స్ ప్రయివేట్ లిమిటెడ్. | తుది సాధ్యాసాధ్యతల నివేదికను సమర్పించడమయింది. సదరు నివేదికను పరిశీలించడమవుతున్నది. |
| | మొత్తం వ్యయం (రూ. కోట్లలో) | 5100 | | |

టి. తారక రామారావు
సమాచార సాంకేతిక విజ్ఞాన,
మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి: (స్థానిక సంస్థలు – నల్గొండ) అధ్యక్షా, ఈరోజు మన తెలంగాణ రాష్ట్రానికి హైదరాబాదు ఒక గుండె కాయ లాంటిది. మన రాష్ట్ర జనాభాలో దాదాపు 25శాతం మంది హైదరాబాదు నగరంలో ఉంటున్నారు. ఉమ్మడి రాష్ట్రం ఉన్నపుడు కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎంతో ముందు చూపుతో అవుటర్ రింగు రోడ్డు, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, మెట్రో రైలు ప్రాజెక్టు ... ఈవిధంగా హైదరాబాదు నగరం లోపల, చుట్టుప్రక్కల ప్రజల సౌకర్యార్థం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అంతర్జాతీయ స్థాయిలో విమానాశ్రయాన్ని నిర్మించడం జరిగింది. కానీ ఈ ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు పూర్తి అయిపోయినా మెట్రో రైలు ప్రాజెక్టు కానీ, ఫ్లైఓవర్ల నిర్మాణం కానీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. ఈ పనులకు సంబంధించి కళ్లముందు ఎక్కడా కూడా పురోగతి కనిపించడం లేదు. అయితే ఒక సంతోషకరమైన వార్త ఏమంటే – ఈ ప్రభుత్వ ప్రణాళికలు, చేయదలుచుకున్న పనులకు సంబంధించి టివి లలో ప్రజెంటేషన్లు, పత్రికలలో ప్రకటనలు చూసినప్పుడు మాత్రం చాలా సంతోషమనిపిస్తుంది. స్కైవేలు, ఫ్లైఓవర్ల నిర్మాణాలను ఒక సినిమాలాగా మంచిగా చూపిస్తున్నారు. ఆ ప్రజెంటేషన్ చూస్తుంటే – రాబోయే రోజుల్లో హైదరాబాదు సిటీ నిజంగా ఇలా ఉంటుందా, ఈ కల నిజమవుతుందా, తొందరగా ఈ

పనులు పూర్తయితే బాగుంటుందని హైదరాబాదు నగరంలో ఉండే ప్రతి ఒక్కరూ అనుకుంటున్నారు.

SRI M.S. PRABHAKAR RAO: Sir, Hyderabad is one of the best cities in the country and GHMC is also one of the best organisations. గత రెండున్నర సంవత్సరాల నుంచి హైదరాబాదు నగరంలో మనం అనేక రకాలైన మార్పులను చూస్తున్నాం. ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితాలను మనం చూస్తున్నాం. జిహెచ్‌యంసి ఎలక్షన్స్‌లో నగర ప్రజలు ఏవిధంగా పెద్ద ఎత్తున ఓట్లు వేశారో మనం చూశాం. యస్ ఆర్‌డిపి క్రింద రూ.2631కోట్లు ఖర్చు పెట్టి ఫ్లైఓవర్స్ , స్కైవేస్, జంక్షన్స్ నిర్మించాలనే ఒక పకడ్బందీ ఆలోచనతో ప్రభుత్వం ముందుకు పోతోంది. ఈ సందర్భంగా గౌరవ మంత్రిగారిని, తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. ఎందుకంటే Hyderabad is a vast city, knowledge hub. చుట్టుప్రక్కల ఉన్న రాష్ట్రాల వారే గాకుండా ఇతర దేశాల వారు కూడా ఇక్కడికి వస్తున్నారు. నగరంలో చేపట్టే స్కైవేస్, ఫ్లైఓర్స్ నిర్మాణానికి సంబంధించి ప్యాకేజీవైజ్‌గా మంత్రిగారు చాలా చక్కగా సమాధానం ఇచ్చారు. ప్యాకేజీ నెం.1 క్రింద ఉన్న కెబిఆర్ పార్కు దగ్గర చేపట్టే జంక్షన్ పనులకు సంబంధించి లీగల్ లిటిగేషన్స్ ఏవైనా ఉన్నాయా? ఉంటే దానిపై ఏమి చర్యలు తీసుకున్నారో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ యన్. రామచంద్రరావు: (పట్టభద్రుల నియోజకవర్గం – మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్) ట్రాఫిక్ ఈజ్ కోసమే హైదరాబాదు నగరంలో స్కైవేస్, ఫ్లైఓవర్లు నిర్మిస్తున్నారు. మల్కాజ్‌గిరి ఏరియాలో ఆర్‌యుబి గానీ ఫ్లైఓవర్ బ్రిడ్జ్ గానీ పూర్తయితే అక్కడ చాలా సమస్యలు పరిష్కారం అవుతాయి. ఎందుకంటే అక్కడ రోడ్డు మధ్యలో రైల్వే ట్రాక్ ఉంది. పనులు కూడా మొదలైనట్లున్నాయి. రైల్వే శాఖతో సమన్వయం చేసుకొని వీలైనంత త్వరగా వాటిని పూర్తి చేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

SRI SYED ALTAF HYDER RAZVI: (Assembly Constituency)

SRI SYED ALTAF HYDER RAZVI: Thank you Sir. The massive programme which is being taken up for the development of Hyderabad, specially to ease the traffic, most of the GHMC limits are covered. This entire detailed answer has been given. So, most of the places are covered Sir. I hope that this takes off very quickly. It is very essential for development. Sir, in this particular programme, one place which I would like to point out where a flyover is definitely is required which connects old city towards this part of Hyderabad, this Goshamahal side. From Muslim Jung bridge, because a lot of connectivity has to be there. Nayapul and Muslim Jung Pul, these two bridges are very coming وہاں سے مسلم جنگ پل پار کرنے کے بعد busy. Every day, you find traffic jams there. towards Goshamahal Stadium, there definitely one flyover is required and that particular area needs to be improved. Secondly Sir, you have mentioned here that from ORR East to ORR West, along Musi you are building up. This is a massive programme which I think that is going to come up in Hyderabad, probably it will change the entire traffic management system of Hyderabad. This will ease a lot of traffic. But at the same time, I would like to ask the Hon'ble Minister through you Sir, whether this flyover will exactly come over Musi river or by the side of Musi river, and the environmental clearances which are required, whether they have been received or not? I would like to ask these two particular things Sir.

శ్రీ కర్నె ప్రభాకర్ : అధ్యక్షా, ఎలాంటి ఆటంకాలు లేకుండా అందమైన నగరంగా హైదరాబాదుని తీర్చిదిద్దాలని చిత్తశుద్ధితో ఆలోచిస్తున్న మంత్రిగారిని అభినందిస్తున్నాను. ఈ సందర్భంగా మంత్రిగారికి ఒక చిన్న సూచన చేస్తున్నాను. ఉప్పల్ నుంచి యల్‌బి నగర్ వరకు ట్రాఫిక్ భయంకరంగా ఉంటోంది. ఉప్పల్ నుంచి మూసీ దాటగానే నాగోలు చౌరస్తా, అల్కాపురి చౌరస్తా, కామినేని చౌరస్తా, యల్‌బి నగర్ చౌరస్తా, సాగర్ చౌరస్తా ... ఈవిధంగా ఎన్నో చౌరస్తాలున్నాయి. ఇక్కడ చిన్న చిన్న ఫ్లైఓవర్స్ గాకుండా ... మూసీ దగ్గర ఒక ఫ్లైఓవర్ టేకాఫ్ అయి సాగర్ రింగు రోడ్డు తర్వాత అలేఖ్య టవర్ దగ్గర ల్యాండ్ అయినట్లయితే బాగుంటుంది. ఈ నిడివి మొత్తం రెండున్నర నుంచి మూడు కిలోమీటర్లుంటుంది. ఈమొత్తం దూరానికి ఒక ఫ్లైఓవర్ నిర్మిస్తే ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవు. ఈ మధ్య కాలంలో నేను జిహెచ్‌యంసి అధికారుల దగ్గర ఒక బ్లూప్రింటును చూశాను. కామినేని చౌరస్తా దగ్గర ఒక అండర్ టన్నెల్, అదే విధంగా యల్‌బినగర్ చౌరస్తా దగ్గర మరొక అండర్ టన్నెల్ నిర్మాణానికి ప్లాన్ చేస్తున్నారు. వాటికి బదులు నేను చెప్పినట్లుగా మూడు కిలోమీటర్ల పొడవు గల ఒక ఫ్లైఓవర్ నిర్మాణం చేపడితే బాగుంటుందని మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను.

శ్రీ డి. రాజేశ్వర్‌రావు: (నామినేటెడ్) నిజామాబాదుకు వెళ్లే మార్గంలో సుచిత్రా చౌరస్తా దగ్గర ఉదయం, సాయంత్రం చాలా రష్‌గా ఉంటోంది. చౌరస్తా దాటడానికి 20 నుంచి 25 నిముషాలు పడుతోంది. అక్కడ స్కూల్స్, కాలేజీలున్నాయి. హైదరాబాదు నగరం అంతర్జాతీయ స్థాయిలో చాలా వేగంగా అభివృద్ధి చెందుతోంది. నగర పొలిమేరలో ఉన్న సుచిత్రా చౌరస్తా దగ్గర, అలాగే కొంపల్లి దగ్గర

మరొకటి, ఈ రెండు ఫ్లైఓవర్స్ చాలా అవసరం, వీలైనంత త్వరగా వీటిని టేకప్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన సబ్జెక్టు. ఈ స్కైవేస్‌ను, ఫ్లైఓవర్స్‌ని ప్రయారిటీలో ఎ,బి,సి అని కేట గిరీలుగా చేసి అత్యవసరమైన వాటిని వెంటనే టేకప్ చేయాలి. టెక్నా లజీ ఎంతో డెవలప్ అయింది. మినిస్టర్ గారు చాలా అనుభవజ్ఞులు. మంచి టెక్నాలజీ ఉపయోగిస్తూ స్కైవేస్, ఫ్లైఓవర్ల నిర్మాణంలో భద్రతా అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. విశ్వ నగరంగా చేసే కార్యక్రమంలో మోడ్రన్ టెక్నాలజీని ఉపయోగించుకుంటే అన్ని రకా లుగా బాగుంటుంది. అవసరమైతే ఒక స్పెషల్ టీమును ఏర్పాటు చేసి, మోడ్రన్ టెక్నాలజీ ఉపయోగిస్తున్న విదేశాలలో పర్యటించి, అధ్య యనం చేసి ఆ టెక్నాలజీని మన దగ్గర కూడా ఇంట్రొడ్యూస్ చేస్తే పర్మనెంటుగా బాగా ఉంటుందని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, ఈరోజు అందరికీ ఈ ప్రశ్న మీద మాట్లాడే అవకాశం కల్పించారు, ఇదొక షార్ట్ డిస్కషన్ అయిపోయింది. హైదరాబాదులో ఐదు దశలలో ఏవిధంగా రోడ్ల నిర్మాణం టేకప్ చేస్తున్నారో మంత్రిగారు స్టేటుమెంటులో వివరంగా చెప్పారు. ఈ కార్యక్రమాలన్నీ జరుగుతూనే ఉంటాయి. నేను హైదరాబాదు ఇన్‌ఛార్జ్ మినిస్టర్‌గా ఉన్నపుడు రూ.2లక్షలు ఖర్చు చేసి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. Hyderabad - Must see అని యూనిసెఫ్ నుంచి ఒక అవార్డు పొందిన విషయం మీకు కూడా తెలుసు. ఓఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం, పివిఆర్ ఎలివే టెడ్ ఎక్స్‌ప్రెస్ హైవే, 13 బ్రిడ్జీలను నిర్మించడం జరిగింది. కంటోన్ మెంటు – మేడ్చల్, కంటోన్మెంటు టు ముఖ్యమంత్రిగారి నియో జకవర్గమైన గజ్వేల్ వరకు, పుత్లీబౌల్ నుంచి నేరుగా యల్‌బి నగర్ వరకు, అలాగే మహబూబ్‌నగర్‌కి వెళ్లే రోడ్డు.... ఈవిధంగా నాలు గైదు కనెక్టింగ్ రోడ్లు ఏవైతే ఉన్నాయో వాటికి సంబంధించిన పనులు వెంటనే ప్రారంభించండి. వర్షా కాలం వచ్చే లోపల రోడ్ల నిర్మాణం గతంలో పూర్తి అయ్యేది. మీరు ప్రకటించిన రోడ్లు ఎక్కడివి అక్కడే ఉన్నాయి. ఈరోజు నగరంలో బంపర్ టు బంపర్ ట్రాఫిక్ ఉంది. గ్రేటర్ హైదరాబాదులో రోడ్లు ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

بازو میں repair کے وقت کہیں ایک گڑھا گرنے سے ایک طرف ٹرافک آ گئی جس کی وجہ سے دور دور تک ٹرافک جام ہو رہی ہے ۔سکندرآباد علاقہ میں تو شام کے وقت آپ جا ہی نہیں سکتے ۔دو تین گھنٹے کم سے کم لگ رہے ہیں ۔میری آپ سے یہ گزارش ہے کہ حیدرآباد کی سڑکیں آپ فوری بنایئے اور میٹرو ریل کا کام speed up کروایئے ،اور ساتھ ہی ساتھ حیدرآباد آنے اور جانے کے لئے skyways فوری شروع کروایئے۔

శ్రీ టి. భానుప్రసాదరావు: అధ్యక్షా, మంత్రిగారికి నేను చేసే సూచన ఏమంటే – ఏదైతే నిజామాబాదు రోడ్డు నుండి నాగ్‌పూర్ హైవేకి వెళ్లే అవకాశం ఉందో దానికి సంబంధించి ఓల్డ్ ఎయిర్‌పోర్టు నుంచి వంద ఫీట్లు తీసుకోగలిగినట్లయితే, దాన్ని తీసుకెళ్లి బాలాన గర్ రోడ్డుకి కనెక్ట్ చేసే అవకాశం ఉంది. బోయిన్‌పల్లి నుంచి పోయే అవసరం లేకుండా డైరెక్టుగా హైవేకి కనెక్టు అయ్యే అవకాశం ఉంటుంది.ఓల్డ్ ఎయిర్‌పోర్టు నుంచి వంద ఫీట్లు తీసుకోగలిగితే ... ఏదైతే బోయిన్‌పల్లి నుంచి ఫ్లైఓవర్ వేయాలని అనుకుంటున్నామో దాని కంటే ఈజీగా కనెక్టివిటీ వచ్చే అవకాశం ఉంది కాబట్టి దాన్ని కూడా పరిశీలించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, యల్ఓపి గారితో సహా చాలా మంది సభ్యులు మాట్లాడుతూ చాలా విలువైన సూచనలు చేశారు. వారికి ఒకసారి మొత్తం ప్రోగ్రాము వివరాలు చెప్పవలసిన అవసరం ఉంది. గౌరవ సభ్యులు రాజగోపాల్‌రెడ్డి గారు మాట్లాడుతూ లక్ష కోట్ల రూపాయలన్నారు. లక్ష కోట్ల ప్రాజెక్టు కాదు ఇది. నేను ఇచ్చిన స్టేటుమెంటు వారు చదువుకొని ఉంటే బాగుండేది. మొత్తం ఆరు ఆకాశ మార్గాలున్నాయి, వాటి పొడవు 111కిలోమీటర్లు. 11మేజర్ కారిడార్స్ ఉన్నాయి, వాటి పొడవు 166కిలోమీటర్లు. 68మేజర్ రోడ్ సెక్షన్స్ వున్నాయి, వాటి పొడవు 348కిలోమీటర్లు. అదే విధంగా 54 జంక్షన్స్ ఉన్నాయి. మొత్తం కలిపి రూ.22784కోట్ల అంచనా వ్యయంతో ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోంది. ఇప్ప టికే రాష్ట్రప్రభుత్వం రూ.2631కోట్ల పనులకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వడం జరిగింది. రాజగోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ – అన్నీ గ్రాఫిక్స్‌లోనే ఉన్నాయి, ఎక్కడా పనులు జరగడం లేదన్నారు, అది సత్యదూరం. వారు చూడవచ్చు, చాలా చోట్ల ఈ కార్యక్రమాలు జరు గుతున్నాయి. దీన్ని నాలుగు దశలుగా తీసుకున్నాం. యస్ఆర్ డిపి మొదటి దశ చూస్తే – కెబిఆర్ పార్కు చుట్టూ ఆరు జంక్షన్స్ పనులు ప్రారంభించవలసి ఉంది. రాజగోపాల్‌రెడ్డిగారు ఆ ప్రాంతంలోనే నివాసం ఉంటారు కాబట్టి ఆ పనులు తొందరగా పూర్త అయితే బాగుంటుందనే ఆతృత వారికి ఉన్నట్లుంది, మాకు కూడా ఆతృతగానే ఉంది. కెబిఆర్ జంక్షన్ పనుల విషయంలో కొంతమంది నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో పిల్ వేశారు. ప్రస్తుతం నేషనల్ గ్రీన్ ట్రిబ్యు నల్‌లో వ్యాజ్యం ఉంది. కోర్టు స్టే ఇచ్చింది. దాని వల్ల కొంత ఆలస్యం జరుగుతోంది. కోర్టుకి కూడా మేము సవివరంగా వివరాలు సమ ర్పించాం. ఈరోజు కెబిఆర్ పార్కు చుట్టూ ట్రాఫిక్ ఎక్కువ కావడం వల్ల పర్యావరణానికి ఏవిధంగా నష్టం జరుగుతోంది, ఈ జంక్షన్స్ ఫ్రీ చేస్తూ ఆకాశ మార్గాలను నిర్మిస్తే అది ఏవిధంగా పర్యావరణ హితంగా

ఉంటుంది, ఏ రకంగా కార్బన్‌డైయాక్సైడ్ లెవెల్స్ కానీ, ఇతర కాలుష్య కారకాల కంటెంట్ తగ్గుతుందో వారికి వివరంగా చెప్పాం. ఈ విషయంలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కూడా ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇస్తుందని ఆశిస్తున్నాం. ఈ ఆరు జంక్షన్స్ కోర్టు కేసు వల్ల ఆగిపోయాయి.

11.40 ఉ. అదేరకంగా ఎల్.బి. నగర్, కామినేని, చింతల్‌కుంట, బైరామల్ గూడా ప్రాంతాల్లో అలా జరగడం లేదు. అక్కడ పనులు జరుగుతున్నాయి. వీటిని 31.03.2018లోగా పూర్తి చేయడం జరుగుతుంది. రసూల్‌పురా పనుల విషయం మొదటిదశలో మూడవ ప్యాకేజీ క్రింద ఉంది. ఆ ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం యొక్క ఎం.హెచ్.ఏ. ఆధ్వర్యంలోని పోలీస్‌లకి అక్కడ క్వార్టర్లు ఉన్నాయి. ఆ స్థలం విషయంలో కేంద్ర హోంమంత్రి గారిని కలవడం జరిగింది. దానికి వారు కూడా ఆ స్థలం ఇవ్వడానికి ఒప్పుకున్నారు. వాటిని కూడా తొందరలోనే ప్రారంభిస్తామని తెలియజేస్తున్నాను.

బయో డైవర్సిటీ, అయ్యప్ప సొసైటీ, రాజీవ్ గాంధీ విగ్రహ జంక్షన్, మైండ్ స్పేస్ లాంటి ప్రాంతాల్లో కూడా పనులు జరుగుతున్నాయి. గౌరవ సభ్యులు అక్కడికి వెళితే అక్కడ జరుగుతున్న పనుల ఉదంతాలు కనబడుతాయని తెలియజేస్తున్నాను. మొదటి దశలో దాదాపుగా 12 జంక్షన్లలో పనులు జరుగుతున్నాయి. మిగతా జంక్షన్లలో కొన్ని పనుల్లో కోర్టు స్టేల వల్ల కొంత ఇబ్బందులున్నాయి. మొత్తం రూ.22,784 కోట్లను ఏరకంగా మీరు సమకూర్చుకుంటారని గౌరవ సభ్యులు అడగడం జరిగింది. నిధుల విషయంలో ఒక బహుముఖ వ్యూహంతో ముందుకు పోతున్నాము. కొంత జి.హెచ్.ఎం.సి., కొంత రాష్ట్రప్రభుత్వం నుండి, కొంత ఋణాల రూపంలో ఇంకా అవసరమైతే కొంత బిఒటి రూపంలో ఇలా రక, రకాల మార్గాల్లో వీటిని తీసుకోబోతున్నాము.

గౌరవ ప్రతిపక్షనాయకులు చెప్పినట్లు, ప్రధానమైన ఆర్టీరియల్ రోడ్స్ ఏవైతే ఉన్నాయో, హైదరాబాద్ నగరానికి పెద్దమొత్తంలో ట్రాఫిక్ వస్తున్న రోడ్స్ ఏవైతే ఉన్నాయో వాటన్నింటినీ గుర్తించడం జరిగింది.

జూబ్లీ బస్టాండ్ నుండి తుర్కపల్లి వరకు ఒక స్కైవే నిర్మించాలనే ఆలోచన ఏదైతే ఉన్నదో దానికి మొత్తం ప్రతిపాదనలు తయారు చేయడం జరిగింది. దానితోపాటు ప్యాట్నీ నుండి బోయిన్‌పల్లి వరకు ఒక స్కైవే నిర్మాణానికి ప్రణాళికవేయడం జరిగింది. ఈ మార్గంలో కొంత కంటోన్మెంట్ స్థలం ఉంది. కాబట్టి, మిలిటరీకి సంబంధించిన దాదాపు వంద ఎకరాల స్థలం తీసుకోవాల్సి ఉంది. ఈ విషయంలో కూడా కేంద్ర రక్షణ మంత్రి శ్రీ మనోహర్ పారికర్ గారిని కలవడం జరిగింది. దానికి ఈక్వలెంట్ వాల్యూగల స్థలం ఇవ్వాలని వారు అడిగారు. దానికి కూడా మన గౌరవ ముఖ్యమంత్రి గారు అంగీకరించారు. కాబట్టి ఆ స్థలాన్ని కూడా మేము తీసుకుంటాము. తప్పకుండా ఈ రెండింటిని త్వరలోనే ప్రారంభిస్తామని తెలియజేస్తున్నాను.

అలాగే గౌరవ సభ్యులు వరంగల్ మార్గం వైపు అడగడం జరిగింది. వరంగల్ మార్గంవైపు వస్తున్న స్కైవే విషయం ప్రస్తుతం National Highway పరిధిలో ఉన్నది. ఈ అంశాన్ని నేషనల్ హైవే ద్వారా దీనిని టేకప్ చేయాలనే ప్రయత్నంలో ఉన్నాము. తప్పకుండా దానిని కూడా ప్రారంభిస్తామని తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు శ్రీ కర్నె ప్రభాకర్ గారు మాట్లాడుతూ, నాగోల్ నుండి సాగర్ రోడ్డు వరకు ఒక స్కైవే ఉంటే బాగుంటుందని వారు ప్రతిపాదించారు. అధ్యక్షా, ఇప్పటికే మనం ఎల్.బి. నగర్ జంక్షన్‌లో పనులు ప్రారంభించి ఉన్నాము. అక్కడ అండర్ ప్రాసెస్ గానీ ఇతర కార్యక్రమాలు ప్రారంభమై ఉన్నాయి. భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఆ విషయాన్ని కూడా పరిశీలించాలని అధికారులకి సూచిస్తాను. Moosi Express Wayని ఏదైతే ప్రతిపాదించడం జరిగిందో, దానిని రూ.5,961కోట్లతో ప్రణాళిక చేయడం జరిగింది. అయితే ఈ స్కైవేని మూసి నదిలోని నీటికి obstruction లేకుండా తీసుకోవాల్సిన అవసరం ఉంది. కాబట్టి, ఈ విషయం మనం ఆలోచన చేసినప్పుడు పర్యావరణ సమస్యను కూడా ఆలోచించాల్సి వస్తుంది. చాలావరకు head grade చేసే అవకాశం ఉంది.

ఉదాహరణకు మనం చూసినట్లయితే హెచ్.ఎం.డి.ఏ.లో గతంలో రేడియల్ రోడ్స్ ఏవైతే మనం తీసుకున్నామో, వాటిలో భాగంగా నార్సింగ్ నుండి, బాపుఘాట్ ప్రాంతామంతా కూడా రేడియల్ రోడ్‌లో భాగంగా చేసుకోవడం జరిగింది. నాగోల్ నుండి క్రింది మార్గం మొత్తం ఔటర్ రింగురోడ్డు వరకు కూడా ఒక రేడియల్ రోడ్‌గా ప్రతిపాదించాం. దానిని కూడా చేయబోతున్నాము. మధ్యలో ఉన్న సిటీ మార్గం ఏదైతే ఉందో, అక్కడా head grade తీసుకోవాలా, elevated తీసుకోవాలా అనే విషయంలో చిన్న మీమాంస ఉంది. కానీ, గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చి ఉన్నారు. Moosi beautification, rejuvenationలో భాగంగా ఆ స్కైవే ఎక్కడెక్కడా అవసరమైతే అక్కడ elevatedగా, ఎక్కడెక్కడా head grade చేయగలిగితే అక్కడక్కడా head grade చేస్తూ, మొత్తంగా 41కిలోమీటర్లు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని. తద్వారా హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ కూడా తగ్గుతుంది. ఎందుకంటే, Outer Ring Roadకి వెస్ట్‌వైపు, ఈస్ట్‌వైపు కూడా కన్క్టివిటీని పెంచాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.

అధ్యక్షా, మీద్వారా గౌరవ సభ్యులకి చేసే విజ్ఞప్తి ఒకటే. శరవేగంగా పెరుగుతున్న ఈ హైదరాబాద్ నగరానికి ఎన్ని ప్రత్యామ్నాయ మార్గాలు ఉంటే అంత మంచిది. కొత్తగా పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ గురించి, మెట్రో గురించి గౌరవ సభ్యులు ప్రస్తావించడం జరిగింది. గౌరవ సభ్యులు శ్రీ కె.రాజగోపాల్‌రెడ్డి గారు అందులో ఏదో జాప్యం జరుగుతుందని అంటున్నారు. ఈ విషయానికి సంబంధం లేకున్నా వారికి నేను చెబుతున్నాను. హైదరాబాద్‌లో ప్రజా రవాణా మెరుగుపరిచే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చాలా చిత్తశుద్ధితో, ప్రణాళికా బద్ధంగా ముందుకు పోతోంది. మెట్రో విషయంలో కూడా ఎవరికీ ఎటువంటి అనుమానాలు అవసరం లేదు. ఈ సంవత్సరం మెట్రో మొదటి దశ తప్పకుండా ప్రారంభమవుతుంది. తప్పకుండా ప్రారంభించి చూపెడతాము.

అదే రకంగా మిగతా స్కైవేలు గానీ, ఇతరత్రా గానీ అన్నింటికీ తప్పకుండా అన్ని రకాల ఆర్థిక వనరులు సమకూర్చుకుంటున్నాము. అవసరమైన చోట రుణాలు సేకరించుకుంటున్నాము. అవసరమైన చోట రాష్ట్ర ప్రభుత్వం, జిహెచ్‌ఎంసి ముందుకు వస్తుంది. మొత్తంగా కలిపి వీటిని ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేస్తాం. గ్రాఫిక్స్‌లో ఉన్నటువంటివి చూడడానికి బాగా అనిపించింది, ఇష్యూ ఎలక్షన్ స్టంట్ అని గౌరవ సభ్యులు అన్నారు. అధ్యక్షా, ఎన్నికల కోసం స్టంట్స్ చేయాల్సిన ఖర్మ మాకు లేదు. కలలు కనండనీ అప్పుడెప్పుడో పెద్దాయన చెప్పారు. అధ్యక్షా, వారు కలలు మాత్రమే కన్నారు. కానీ, కలల్ని నిజం చేసే బాధ్యత మేము తీసుకున్నాము. తప్పకుండా ఆ కలలన్నీ నిజం అవుతాయి. గౌరవ ముఖ్యమంత్రి గారు 2001లో ఆనాడు తెలంగాణ సాధన అని ఏనాడైతే ప్రయాణం ప్రారంభించారో ఆనాడు కూడా చాలామంది ఇలానే మాట్లాడారు. ఇదొక pipe dream అన్నారు, ఇదొక కల అన్నారు. సాకారం కాదన్నారు. కానీ, 14 సంవత్సరాల తరువాత దేశంలో ఎట్లైతే ఒప్పించి, మెప్పించి తెలంగాణ సాధించుకున్నామో వారితోసహా అందరిని కూడా ఎట్లా అయితే ఒప్పించి తెలంగాణ సాధించుకున్నామో ఈ కల కూడా నెరవేరుతుంది. గౌరవ సభ్యులు శ్రీ కె. రాజ గోపాల్‌రెడ్డి గారు కూడా మన మధ్యనే ఉండి బ్రహ్మాండంగా చూస్తారని చెప్పి తెలియజేస్తున్నాను.

## ఎస్సీ, ఎస్టీ మరియు అల్ప సంఖ్యాక వర్గాలకు ఆశ్రమ పాఠశాలలు

ప్రశ్న నెం.1771(150)

శ్రీ పురాణం సతీష్‌కుమార్, ఎం.ఎల్.సి.:– గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (విద్యా) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

(అ) రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ విద్యార్థుల కోసం కొత్తగా ప్రారంభించిన నైవాసిక పాఠశాలల సంఖ్య ఎంత ?

(ఆ) వాటి జిల్లా–వారీ వివరాలేమిటి ?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి(విద్యా) (శ్రీ కడియం శ్రీహరి):– (అ)తెలంగాణ ప్రభుత్వం 2016–17 విద్యా సంవత్సరంలో 104 సాంఘీక సంక్షేమ నైవాసిక పాఠశాలలు, 71 మైనారిటీల నైవాసిక పాఠశాలలు, 51 గిరిజన సంక్షేమ నైవాసిక పాఠశాలలను మంజూరు చేసి, ప్రారంభించింది.

(ఆ) సాంఘీక సంక్షేమ, మైనారిటీల సంక్షేమ, గిరిజన సంక్షేమ నైవాసిక పాఠశాలల జిల్లా–వారీ వివరాలను పట్టిక రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

## NEW DISTRICT WISE DETAILS OF TSWR INSTITUTIONS

| Sl.No | Name of the District | No. of newTSWR Schools |
|---|---|---|
| 1 | Asifabad | 2 |
| 2 | Adilabad | 1 |
| 3 | Komaram Bheem (Mancherial) | 4 |
| 4 | Nirmal | 1 |
| 5 | Karimnagar | 3 |
| 6 | Jagityal | 4 |
| 7 | Peddapalli | 1 |
| 8 | Warangal Urban | 3 |
| 9 | Warangal Rural | 3 |
| 10 | Jayashankar (Bhupalapalli) | 4 |
| 11 | Mahabubabad | 1 |
| 12 | Khammam | 5 |
| 13 | Bhadradri (Kothaagudem) | 3 |
| 14 | Mahaboob Nagar | 6 |
| 15 | Wanaparthy | 3 |
| 16 | Nagarkunrool | 5 |
| 17 | Jojulamba (Gadwal) | 4 |
| 18 | Nalgonda | 7 |
| 19 | Suryapet | 4 |
| 20 | Vikarabad | 4 |
| 21 | Nizamabad | 4 |
| 22 | Kamareddy | 2 |
| 23 | Rajanna (Sircilla) | 4 |
| 24 | Sangareddy | 1 |
| 25 | Medak | 1 |
| 26 | Hyderabad | 1 |
| 27 | Ramgareddu (Shamshabad) | 7 |
| 28 | Medchal (Malkajgiri) | 4 |
| 29 | Siddipet | 8 |
| 30 | Jangaon | 1 |
| 31 | Yadadri | 3 |
| | Total | 104 |

**Note:**

* 103 new TSWR Schools and 30 Women Degree Colleges sanctioned vide G.O. Ms. 20 SCD (RS) Dept., dated: 02.06.2016; and

* 1 new TSWR School at Dubbak, Siddipet vide G.O. Ms. No. 100SCD (RS) Dept., dated: 19.02.2016 for the academic year 2016-17

**DISTRICT WISE STATEMENT OF MINORITIES RESIDENTIAL SCHOOLS**

| Sl.No | Name of the District | No. of newTSWR Schools |
|---|---|---|
| 1 | Adilabad | 2 |
| 2 | Nirmal | 3 |
| 3 | Komaram Bheem (Asifabad) | 1 |
| 4 | Mancherial | 1 |
| 5 | Karimnagar | 3 |
| 6 | Peddapally | 2 |
| 7 | Jagityal | 2 |
| 8 | Rajanna (Sircilla) | 1 |
| 9 | warangal | 1 |
| 10 | Warangal (Rural) | 1 |
| 11 | Mahaboobabad | 1 |
| 12 | Jangaon | 1 |
| 13 | Khammam | 3 |
| 14 | Bhadradri | 2 |
| 15 | Nalgonda | 2 |
| 16 | Suryapet | 2 |
| 17 | Yadadri | 1 |
| 18 | Hyderabad | 8 |
| 19 | Rangareddy | 3 |
| 20 | Medchal (Malkajgiri) | 4 |
| 21 | Vikarabad | 3 |
| 22 | Mahaboobnagar | 4 |
| 23 | Jogulamba (Gadwal) | 1 |
| 24 | Nagarkurnool | 2 |
| 25 | Medak | 2 |
| 26 | Siddipet | 3 |
| 27 | Sangareddy | 6 |
| 28 | Nizamabad | 4 |
| 29 | Kamareddy | 2 |
| 30 | Wanaparthy | 0 |
| 31 | Jayashankar (Bhulapalle) | 0 |
| | Total | 71 |

**Note:**

Orders have been issued vide G.O. Ms. No. 35 M.W. (Estt.I) Dept, dated 17.10.2016 sanctioning (90) Minorities Residential Schools during the academic year 2017-18 which includes Wanaparthy and Jayashankar (Bhulapalle) Districts as mentioned in Serial Nos. 30 and 31 above.

**LIST OF NEW 51 TRIBAL RESIDENTIAL SCHOOLS IN TELANGANA**

| Sl.No | Name of the District | Schools | B/G | Total schools in each District |
|---|---|---|---|---|
| 1 | Adilabad | Indravelli | Girls | 2 |
| 2 | Adilabad | Boath (Buggaram) | Girls | |
| 3 | Asifabad | Jainoor | Girls | |
| 4 | Asifabad | Tiryani | Girls | 3 |
| 5 | Asifabad | Sirpur | Girls | |
| 6 | Nirmal | Bhainsa | Girls | 1 |
| 7 | Sircilla | Sircilla Town | Girls | 1 |
| 8 | Kothagudem/ Bhadradri | Kothagudem | Girls | |
| 9 | Kothagudem/ Bhadradri | Chandrugonda | Girls | 3 |
| 10 | Kothagudem/ Bhadradri | Manuguru | Girls | |
| 11 | Khammam | Bhadrachalam (Thirumalayapalem) | Boys | 3 |
| 12 | Khammam | Singareni | Boys | |
| 13 | Khammam | Wyra | Girls | |
| 14 | Warangal Rural | Parvathagir | Girls | 2 |
| 15 | Warangal Urban | Hanamkonda | Girls | |
| 16 | Mahabubabad | Kesamudram | Girls | 2 |
| 17 | Mahabubabad | Mahabubabad | Boys | |
| 18 | Jangaon | Palakurthy | Girls | 1 |
| 19 | Jayashankar Bhulapally | Mulug | Boys | 2 |
| 20 | Jayashankar Bhulapally | Kataram | Girls | |
| 21 | Mahabubnagar | Jadcherla | Girls | 2 |
| 22 | Mahaboobnagar | Mahaboobnagar | Girls | |
| 23 | Nagarkurnool | Achampet | Girls | 1 |
| 24 | Medak | Narsapur | Girls | |
| 25 | Medak | Kowdipally | Boys | 3 |
| 26 | Medak | Medak | Girls | |
| 27 | Sangareddy | Narayankhed | Boys | |
| 28 | Sangareddy | Manur | Girls | |
| 29 | Sangareddy | Kangti | Boys | 5 |
| 30 | Sangareddy | Kalher | Girls | |
| 31 | Sangareddy | Zaheerabad | Girls | |
| 32 | Siddipet | Husnabad | Boys | 1 |

| | | | | |
|---|---|---|---|---|
| 33 | Nalgonda | Devarkonda | Boys | |
| 34 | Nalgonda | Kondamallepally | Girls | |
| 35 | Nalgonda | Miryalguda | Girls | 5 |
| 36 | Nalgonda | Damarcharla | Boys | |
| 37 | Nalgonda | Peddavoora | Boys | |
| 38 | Suryapet | Chivvemla | Girls | 1 |
| 39 | Nizamabad | Dichpally (Indalvai) | Girls | |
| 40 | Nizamabad | Cheemanpally | Boys | 3 |
| 41 | Nizamabad | Manila | Girls | |
| 42 | Kamareddy | Nagireddypet | Boys | |
| 43 | Kamareddy | Yellareddy | Girls | 3 |
| 44 | Kamareddy | Banswada | Boys | |
| 45 | Vikarabad | Kodangal | Boys | |
| 46 | Vikarabad | Pargi | Girls | 3 |
| 47 | Vikarabad | Tandur | Girls | |
| 48 | Ranga Reddy | Kandukur | Boys | |
| 49 | Ranga Reddy | Jangammet | Girls | 4 |
| 50 | Ranga Reddy | Kothur | Boys | |
| 51 | Ranga Reddy | Ibrahimpatnam | Boys | |
| | Total | | | 51 |

శ్రీ పురాణం సతీష్‌కుమార్ : (స్థానిక సంస్థలు – ఆదిలాబాద్) అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు ఎప్పటికీ చెప్పేవారు. తెలంగాణకు పట్టినటువంటి సకల దరిద్రాలు పోవాలంటే విద్యే ఏకైక పరిష్కారం అని చెప్పి పలుమార్లు చెప్పేవారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యనందించాలని ప్రభుత్వం తీసుకుంటున్నటువంటి ఈ చర్యల్లో భాగంగా దేశంలో ఎక్కడ కూడా ఇన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు ఎస్సీ/ఎస్టీ, మైనారిటీల కోసం మంజూరు చేసిన దాఖలాలు లేవు. కానీ, తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇన్ని పాఠశాలలు మంజూరు చేసినటువంటి గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు ఉప మంత్రివర్యులకి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

గౌరవ మంత్రివర్యులు చెప్పినట్లు, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో మైనారిటీలకు 70శాతం రిజర్వేషన్ ఉంది. అక్కడున్నటువంటి 240 సీట్లలో 75శాతం సీట్లు మైనారిటీ విద్యార్థులకు ఇవ్వగా మిగిలిపోయినటువంటి సీట్లు ఏవైతే ఉన్నాయో, ఉదాహరణకు మంచిర్యాలలో ఉన్నటువంటి మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో 140మంది మాత్రమే మైనారిటీ విద్యార్థులు అడ్మిషన్ తీసుకోగా, మిగతా సీట్లు అందులో ఖాళీగా ఉన్నాయి. మిగతా సీట్లు ఇతర కులాల పిల్లలతో భర్తీ చేయాలని కోరగా అనుమతి కొరకు ప్రభుత్వానికి లేఖ వ్రాయడం జరిగిందని పాఠశాల అధికారులు తెలియజేస్తున్నారు. కాబట్టి, అలా కాకుండా మిగిలిపోయినటువంటి ఆ సీట్లని బిసి, ఓసి పిల్లలతో భర్తీ చేసే అధికారం సంబంధిత జిల్లా కలెక్టర్లకే ఇవ్వాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ప్రస్తుతం ప్రారంభించినటువంటి పాఠశాలలు కొన్ని చిన్న, చిన్న గదుల్లోనే ప్రారంభించడం జరిగింది. అయినప్పటికీ వాటికి జిల్లా కలెక్టర్లతో భూసేకరణ చేయించి త్వరితగతిన నిర్మిస్తే ప్రభుత్వం ఏ లక్ష్యంతోనైతే ఈ పాఠశాలలు ప్రారంభించారో ఆ లక్ష్యం నెరవేరుతుందని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

Social Welfare and Tribal Welfare Departments నుండి పాఠశాలలు మంజూరు అయ్యాయి. ఇవే కాకుండా కనీసం జిల్లాకు ఒకటైనా బాలికలది/బాలురది గానీ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలు ప్రారంభించే ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద ఏమైనా ఉన్నాయా తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే ఈ పాఠశాలలు ప్రారంభించడం వల్ల ఎంతమందికి ఎంప్లాయ్‌మెంట్ కలిగిందో తెలియజేయాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులని కోరుతున్నాను.

శ్రీ సబావత్ రాములు నాయక్ : (నామినేటెడ్) అధ్యక్షా, మన రాష్ట్రంలో ఎస్సీ/ఎస్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు బ్రహ్మాండగా నడుస్తున్నాయి. అదేవిధంగా ఇందాక గౌరవ సభ్యులు చెప్పినట్లుగా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలు కనీసం జిల్లాకు ఒకటైనా మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా రెసిడెన్షియల్ పాఠశాలల్లో మిగిలిపోయినటువంటి సీట్లను భర్తీ చేసే అధికారం కలెక్టర్లకే ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ జి. జగదీశ్ రెడ్డి : అధ్యక్షా, ఈ సంవత్సరం ప్రారంభించినటువంటి ఐదు, ఆరు, ఏడు తరగతులకు సంబంధించి 1427 మందిని నాన్ టీచింగ్ స్టాఫ్‌గా, 2171మందిని టీచింగ్ స్టాఫ్‌గా టెంపరరీ బేసిస్‌లో రిక్రూట్‌మెంట్ చేసుకొని పాఠశాలలను ప్రారంభించడం జరిగింది. గౌరవ సభ్యులు విద్యార్థుల ఖాళీల భర్తీ విషయాల గురించి అడిగారు. మైనారిటీలకు కేటాయించిన 75శాతం పోగా, ఓపెన్ కోటాగా మిగిలి ఉన్నటువంటి 25శాతం సీట్లలో ఏ కులానికి సంబంధించిన వారు వచ్చినా వారితో భర్తీ చేయాలని అధికారులకి సూచించాము.

డిగ్రీ కళాశాలలకి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 30 ఎస్సీ మహిళా డిగ్రీ కళాశాలలు ప్రారంభించుకోవడం జరిగింది. బీసీలకు కూడా కొన్ని ప్రారంభించడం జరిగింది. మైనారిటీలకు సంబంధించి మొత్తం 200 పాఠశాలలని ప్రారంభించాలని మొన్ననే గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. వాటిని కూడా

వచ్చే సంవత్సరానికి ప్రారంభించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాము.

శ్రీ పురాణం సతీష్‌కుమార్ః అధ్యక్షా, మిగిలిపోయిన ఖాళీల్లో బిసి, ఓ.సి. విద్యార్థులతో భర్తీ చేయడానికి పాఠశాల యాజమాన్యం ఒప్పుకోవడం లేదు. దయచేసి మంత్రివర్యులను కలెక్టర్లకు సరైన సూచనలు ఇవ్వాలని కోరుతున్నాను. అదేవిధంగా హౌజ్‌కి సమర్పించిన నోట్‌లో జిల్లాల పేర్లు తప్పులు లేకుండా చూడాలని మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ జి. జగదీశ్‌రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చేసిన సూచనలు పరిగణలోకి తీసుకుంటాము. సీట్లకు సంబంధించి, వాస్తవానికి ఉన్న సీట్లకంటే ఎక్కువగానే దరఖాస్తులు వస్తున్నాయి. ఆ డిమాండును దృష్టిలో పెట్టుకొనే పాఠశాలల సంఖ్య పెంచుతున్నాము. తప్పకుండా గౌరవ సభ్యులు చేసిన సూచనలు పరిగణలోకి తీసుకుంటాము.

మిస్టర్ ఛైర్మన్ ప్రశ్న నెం.1748(151) సభ్యుడి కోరిక మేరకు వాయిదా వేయడం అయినది. ఇప్పుడు జీరో అవర్.

## II. సభా కార్యక్రమం

## 1. ప్రత్యేక ప్రస్తావనలు

(A) శ్రీ పూల రవీందర్ : అధ్యక్షా, మన ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు మంత్రివర్యులు ఒక మంచి నిర్ణయం తీసుకొని ఉద్యోగులకు మరియు ఉపాధ్యాయులకు క్యాష్‌లెస్ హెల్త్ కార్డ్స్ ఇంప్లిమెంట్ చేసే కార్యక్రమాన్ని ఇటీవల లాంచింగ్ చేసినందుకు ప్రత్యేకంగా అభినందనలు, ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

ముఖ్యంగా కొన్ని సొసైటీ పాఠశాలలు, for example... Social Welfare Residential Schools, B.C. Welfare Schools, Tribal Welfare Schools, Model Schools అట్లాగే ఈ సొసైటీ పాఠశాలలని క్యాష్‌లెస్ హెల్త్ కార్డ్స్ స్కీమ్‌లోకి తీసుకురావాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను. అలాగే Social Welfare Schoolsకి ప్రతినెల రెండవ వారంలో వేతనాలు అందిస్తున్నారు. ఆ విధంగా కాకుండా అన్ని సొసైటీల లాగే ఒకటవ తేదీనే వేతనాలు అందేట్లుగా చూడాలని తమరిద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : అధ్యక్షా, గౌరవ సభ్యుల యొక్క ప్రశ్న నోట్ చేసుకోవడం జరిగింది.

(B) శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు : అధ్యక్షా, నగరంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏవిధంగా దోచుకుంటున్నారు అనే విషయాన్ని ప్రస్తావిస్తాను.

శ్రీ గులాం సందాని సూఫీ గారు మాజీ ఎం.ఎల్.ఏ.గా మరియు నిజామాబాద్ జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా కూడా పనిచేశారు. వారు 13వ తేదీన 3గం.లకు సెంచురీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అడ్మిట్ కావడం జరిగింది. 7గం.లకి ఆయన చనిపోయారు. అతని పేరుమీద మూడు గంటల్లోనే ఆసుపత్రి యాజమాన్యం రూ.3.35లక్షలు బిల్ చేయడం జరిగింది. అసలు ఏమి జరిగిందని ఆసుపత్రి యాజమాన్యాన్ని అడిగితే స్టెంట్ వేసి మేము చేసే ప్రయత్నం చేశాం. కానీ, చనిపోయారు. దీనికి ఇంత డబ్బు ఖర్చు అయిందని చెప్పారు.

కుటుంబ సభ్యుల ఆరోపణ ఏమిటంటే, ఆపరేషన్ విజయవంతంగా చేయలేదు. కాబట్టి, మనిషి ప్రాణం పోయింది అని ఆరోపిస్తున్నారు. ఒక్క పైసా కూడా డిస్కౌంట్ ఇవ్వకుండా పూర్తిగా డబ్బులు చెల్లించిన తరువాతనే డెడ్‌బాడీని తీసుకువెళ్లాలని ఆసుపత్రి యాజమాన్యం తెలియజేయడంతో పూర్తి డబ్బులు చెల్లించి డెడ్‌బాడీని తీసుకువెళ్లడం జరిగిందని అంటున్నారు.

ఈవిధంగా ఒక మాజీ ఎమ్మెల్యేని దోపిడీకి గురి చేసింది సెంచురీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి. ఈ ఆసుపత్రి రోడ్ నెం.12లో ఉంది. దీనిపైన ప్రభుత్వం సూమోటో క్రింది కేసు బుక్ చేసి విచారణ చేయాలని, లేదంటే ఏదైనా ఎంక్వైరీ అయినా వేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : అధ్యక్షా, ఈ అంశంపై తప్పకుండా విచారణ చేసి, రిపోర్టు కూడా గౌరవ సభ్యులకి అందజేస్తామని తెలియజేస్తున్నాను.

12.00 మ.

(C) శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డిః( ఉపాధ్యాయ నియోజక వర్గం - మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్) రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీ గురుకుల పాఠశాలలు నిర్వహించబడుతున్నాయి. ఈ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్నటువంటి సిబ్బంది ఈ పాఠశాలలను ఒకే గొడుగు క్రిందకు తీసుకు రావాలని ఎప్పటి నుండో డిమాండు చేస్తున్నారు. కేవలం ఒకే గొడుగు క్రిందకు తీసుకు రావడమే కాకుండా ఇందులో పనిచేస్తున్నటువంటి అధ్యాపకులు, ఉపాధ్యాయులందరికీ కూడా ఒకే రకమైన పే స్ట్రక్చర్ ఉంటే బాగుంటుందని అంటున్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఈ పాఠశాలలను ఒకే గొడుగు క్రిందకు తీసుకొచ్చే ఆలోచన చేస్తుందా? రెండవది – వారందరికీ ఒకే రకమైన పే స్ట్రక్చర్ అమలు చేసే ప్రతిపాదన ఉందా, అని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ జోగు రామన్న : గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

(D) శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : పేదలకు ఉద్దేశించబడిన రూపాయికి కిలో బియ్యం అనే పథకాన్ని కొంతమంది మధ్య దళారులు, వ్యాపారస్తులు, రేషన్ డీలర్లు కుమ్మక్కై పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తున్నారు. రూపాయికి కిలో బియ్యాన్ని బయట ఓపెన్ మార్కెట్‌లో వ్యాపారులు ఏడు రూపాయల నుండి ఎనిమిది రూపాయల వరకు కొంటున్నారు. అలాగే కోళ్ల ఫారాలలో వేసే దాణా క్రింద అనేక అక్రమాలతో మార్కెటింగ్ చేస్తున్నారు. ఇది చాలా దారుణం. ఈ విధంగా మార్కెటింగ్ చేసే వారిని కాకినాడ పోర్టులో పట్టుకోవడం జరిగింది.

అలాగే భోలక్‌పూర్‌లో రెండు టన్నుల బియ్యాన్ని పట్టుకోవడం జరిగింది. ఇలా అనేక ఇన్సిడెంట్స్ జరిగాయి. ఇది చాలా అన్యాయమైనటువంటి దందా. ప్రభుత్వం సివిల్ సప్లైస్ డిపార్టుమెంట్‌లో విజిలెన్స్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ వేసి దీనిని అరికట్టవలసిన అవసరముంది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు 'రైట్ టు ఫుడ్' అనే యాక్ట్ తీసుకురావడం జరిగింది. ఈ బియ్యాన్ని పాలిష్ చేసి, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌లో కూడా సప్లై చేసి సన్నబియ్యంగా ఇవ్వడం జరుగుతోంది. ఇటువంటి దందా ఎక్కడ జరుగుతోంది? ఎవరు ఎవరితో కుమ్మక్కవుతున్నారో సమగ్ర దర్యాప్తు చేసి బాధ్యుల మీద కఠిన చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : ఈ అంశం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఇప్పటికే చర్యలు మొదలు పెట్టాము. తప్పకుండా దోషులను కఠినంగా శిక్షిస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(E) శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో దాదాపు 37,000 మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారు. అందులో 5,000 మంది కార్మికులు పర్మనెంట్ బేసిస్‌లో పని చేస్తున్నారు. మిగతా 32,000 మంది కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్నారు. ఆ కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్నవారి భవిష్యత్తు ఏమిటి? వారిని ఎప్పటిలోగా రెగ్యులరైజ్ చేస్తారు? అనే విషయాన్ని ప్రభుత్వం తెలియజేయడం లేదు.

రాంకీ అనే కాంట్రాక్టరుకి చెత్తను తొలగించి, తరలించడానికి ప్రతి నెల ప్రభుత్వం రూ.3.30 కోట్లు చెల్లిస్తోంది. ప్రభుత్వంలో ఉన్నటువంటి పర్మనెంట్ డ్రైవర్లను కూడా అతడే వాడుకుంటున్నాడు. డబ్బులు జి.హెచ్.ఎం.సి. ఇస్తోంది కానీ, కాంట్రాక్టరు పని చేయించుకుంటున్నాడు. ఇందులో విచిత్రమేమిటంటే, కాంట్రాక్టర్ ప్రతి నెలా రూ.3.00 కోట్ల వరకు డబ్బులు తీసుకుంటున్నాడు. ఒకవేళ జి.హెచ్.ఎం.సి ఆ కాంట్రాక్టును కార్మికులకు ఇచ్చినట్లయితే రూ.2.00 కోట్ల వరకు ఆదా అవుతుందని అంటున్నారు.

తక్షణమే యూనియన్ ఎన్నికలు నిర్వహించమని 2015 సంవత్సరంలో హైకోర్టు డైరెక్షన్ ఇచ్చిన తరువాత కూడా ప్రభుత్వం, అధికారుల ఒత్తిడి వల్ల అక్కడ కార్మికులకు స్వేచ్ఛ లేకుండా ఎన్నికలు నిర్వహించకుండా చేయడం జరిగింది. కాబట్టి హైకోర్టు ఇచ్చిన ఆర్డర్ ప్రకారంగా తక్షణమే యూనియన్ ఎన్నికలు నిర్వహించండి. 32,000 మంది కార్మికులు ఎన్నో సంవత్సరాల నుంచి రూ.7,000/-లకు రూ.9,000/-లకు కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారు. కాబట్టి వాళ్లని పర్మనెంట్ చేయమని కోరుతూ, అలాగే వాళ్లకు 10వ పిఆర్‌సి కూడా వర్తించే విధంగా వేతనాలు తక్షణమే పెంచాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : అధ్యక్షా, ఎల్‌ఓపి గారు ఇచ్చిన అంశాన్ని తప్పకుండా సంబంధిత మంత్రి గారికి పాస్ ఆన్ చేస్తాను.

(F) శ్రీ కర్నె ప్రభాకర్ : మునుగోడు నియోజక వర్గంలోని చందూరు మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల 295 మంది విద్యార్థులతో ప్రారంభమై నాలుగు సంవత్సరాలు కావొస్తోంది. అందులో బి.ఏ., బి.కామ్, బి.జడ్.సి., బి.ఎస్సీ (మ్యాథ్స్) కోర్సులు ఉన్నాయి. దీనికి పర్మనెంట్ బిల్డింగ్ లేదు. ఇది ప్రైమరీ స్కూల్ ఆవరణలో నడుస్తోంది. ఒక దాత ముందుకు వచ్చి ఆ కళాశాలకు ఐదు ఎకరాల భూమిని ఇస్తానని చెప్పడం జరిగింది. కొన్ని వివాదాల కారణంగా, ప్రభుత్వం చొరవ తీసుకోక పోవడం వల్ల దాత మళ్లీ వెనక్కి వెళ్లిపోవడం జరిగింది. అందులో 295 మంది విద్యార్థులు ఉన్నారు కాబట్టి వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అన్ని సౌకర్యాలతో కూడిన ఒక కొత్త బిల్డింగ్ కట్టించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

మరొక అంశం - ఇప్పటి యాదాద్రి జిల్లాలోని మునుగోడు నియోజక వర్గంలో చౌటుప్పల్ మండల కేంద్రంలో ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఐదు ప్రైవేటు జూనియర్ కళాశాలలు ఉన్నాయి. మొత్తం ఆరు జూనియర్ కళాశాలల్లో 1800 మంది విద్యార్థులు పై చదువులకు ప్రతి సంవత్సరం ఇతర ప్రాంతాలకు వెళుతున్నారు. అక్కడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కావాలనే డిమాండు ఉన్నది. నాలుగు, ఐదు మండలాలకు మధ్యన డివిజన్ కేంద్రంగా ఏర్పడింది కాబట్టి దయచేసి కొత్త డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : అధ్యక్షా, వారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

(G) శ్రీ సభావత్ రాములు నాయక్ : ఆసీఫాబాద్ జిల్లాలో శంకర్‌లోది అనే గ్రామం ఉంది. అది పర్యాటక కేంద్రం. అంతకు ముందు ట్రైబల్ వెల్ఫేర్ మినిస్టర్ చందులాల్‌గారిని అడిగితే రూ.5.82

కోట్లు అక్కడ ఉన్న రోడ్డుకి నిధులు మంజూరు చేయడం జరిగింది. అయితే ఇక్కడ 41 రోజులు సేవాలాల్ మహారాజ్ దీక్షను చాలా పవిత్రంగా చేస్తారు. అలాగే నార్నూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో కూడా లంబాడి ప్రజలు దీక్ష చేస్తారు. దానికొరకు మంత్రిగారిని రూ.20.00 లక్షలు ఇవ్వమని రిక్వెస్ట్ చేస్తే రూ.10.00 లక్షలు ఇవ్వడం జరిగింది. దానికి సంబంధించి జి.ఓ కాపీ కూడా నా దగ్గర ఉంది. రూ.10.00 లక్షలు సరిపోవడం లేదు. జిల్లా కలెక్టర్ గారు కూడా ప్రభుత్వానికి ఇది దీక్ష భూమిగా డిక్లేర్ చేయాలని ప్రతిపాదన పంపించడం జరిగింది.

అంతకు ముందు పది జిల్లాలు ఉన్నప్పుడు సేవాలాల్ మహారాజ్ జయంతికి ప్రభుత్వం ఒక కోటి రూపాయలు ఇస్తూ ఉండేది. ఇవ్వాళ 31 జిల్లాలు అయినవి అందువల్ల ఒక జిల్లాకు రూ.10.00 లక్షలు సరిపోవడం లేదు. కాబట్టి దానికొరకు రూ.3.00 కోట్లు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. అలాగే కొత్తపల్లిని దీక్షభూమిగా ప్రకటించినట్లయితే బాగుంటుంది. నాగోబ జాతర మాదిరిగా బంజారాలకు అక్కడ ఒక జాతరను ఏర్పాటు చేసి, ప్రజా దర్బార్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ జోగు రామన్న : గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

## 2. వాయిదా ప్రతిపాదన :

మిస్టర్ ఛైర్మన్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థి వేముల రోహిత్ ఆత్మహత్య మరియు తదనంతర పరిణామాలపై ఏడాది కాలం పూర్తయినా రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టనందుకు నిరసిస్తూ, ఈ విషయమై చర్చించాలని శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

టీ విరామం కొరకు సభను 20 నిమిషాల పాటు వాయిదా వేయడమైనది.

(టీ విరామం కొరకు సభ మధ్యాహ్నం 12.21 గంటలకు వాయిదా పడింది.)

**12.20 మ.** (టీ విరామానంతరం సభ తిరిగి మధ్యాహ్నం 12.35 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు.)

## III. లఘు చర్చ

మిస్టర్ ఛైర్మన్: సైనిక సంక్షేమం – ప్రభుత్వ కార్యక్రమాలు అనే లఘు చర్చను ముఖ్యమంత్రిగారి తరపున రోడ్లు, భవనాల శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరావుగారిని స్టేట్‌మెంట్ ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

### సైనిక సంక్షేమం ప్రభుత్వ కార్యక్రమాలు

శ్రీ తుమ్మల నాగేశ్వరావు: భారతదేశ భౌగోళిక సమగ్రతను, సార్వభౌమాధికారాన్ని కాపాడేందుకు సైనికులు తమ విధ్యుక్తధర్మాన్ని నిర్వర్తిస్తున్నారు. రక్తం గడ్డ కట్టించే చలిలో అయినా, దేహాన్ని దహించే ఎడారి ఉష్ణోగ్రతలోనైనా, ఆక్సిజన్ సరిగా అందని శిఖరాగ్రాల మీదనైనా..... ఎక్కడైనా సరే, ఎన్నో కష్టాలు భరిస్తూ ఎంతో సాహసంతో సరిహద్దుల్లో సైనికులు కాపలా కాస్తున్నారు. వారి త్యాగనిరతి వల్లనే దేశ పౌరులు భద్రతతో జీవించగలుగుతున్నారు. తాము పుట్టి పెరిగిన ప్రాంతానికి, తల్లిదండ్రులకు, భార్యబిడ్డలకు దూరంగా ఉంటూ..... జీవితంలో ఎక్కువ భాగం దేశ రక్షణలోనే నిమగ్నమవుతున్నారు. ఒక్క సరిహద్దుల్లోనే కాదు, దేశంలో ఎక్కడ ఏ విపత్తు సంభవించినా మేమున్నామని సైనికులు రంగంలోకి దూకుతున్నారు. సహాయక చర్యలు చేపడుతున్నారు. వారు తమ ప్రాణం కన్నా, తమ కుటుంబ క్షేమం కన్నా..దేశాన్ని క్షేమంగా ఉంచడమే ప్రధానమని భావించి అహరహం పరిశ్రమిస్తున్నారు. అటువంటప్పుడు వారి క్షేమాన్ని, వారి కుటుంబాల క్షేమాన్ని సమాజం తన బాధ్యతగా స్వీకరించాలి. అదే మనం వారికి చెల్లించే నిజమైన కృతజ్ఞత అవుతుంది.

తెలంగాణ రాష్ట్రం సైనిక సంక్షేమంలో భారతదేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలి. ఇందుకోసం ప్రజాప్రతినిధుల, ఉద్యోగుల స్వచ్ఛంద భాగస్వామ్యాన్ని కోరాం. వారి సహకారంతో ఒక సమగ్ర విధానాన్ని ప్రవేశపెడుతున్నాం. ఈ పథకం ద్వారా విధి నిర్వహణలో కొనసాగుతున్న సైనికులూ, మరణించిన సైనికుల కుటుంబ సభ్యులూ, యుద్ధంలో క్షతగాత్రులైన వారూ, అంగవైకల్యం పొందిన వారూ, మాజీ సైనికులూ.....ప్రయోజనం పొందుతారు.

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సైనికుల సంక్షేమం కోసం ప్రత్యేక నిధి ఏర్పాటు చేస్తున్నాం. సైనికులు, వారి కుటుంబాల సంక్షేమం కోసం ఖర్చు చేస్తాం. సైనికుల సంక్షేమం కోసం చేపట్టే కార్యక్రమాల కోసం తమ వంతు ఆర్థిక సహకారం అందించాలనే ప్రభుత్వం పిలుపు నందుకుని...మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలు, ప్రభుత్వ ఉద్యోగులు ముందుకొచ్చారు. ముఖ్యమంత్రి, మంత్రులు ప్రతీ ఏటా రూ.25,000, ఎం.ఎల్.ఏ.లు, ఎం.ఎల్.సి.లు, ఎం.పి.లు రూ.10,000 సైనిక సంక్షేమ నిధికి ఇవ్వాలని

నిర్ణయించుకున్నాం. రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు తమ ఒకరోజు వేతనాన్ని ఈ నిధికి అందివ్వడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు. సైనికుల పట్ల తమ ఆదరాభిమానాలను ప్రకటించినందుకు ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులకు, ఉద్యోగులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

మాజీ సైనికులకు కేంద్ర ప్రభుత్వం పెన్షన్ ఇస్తుంది. సైనికులెవరైనా రిటైర్ అయిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వంలో ఉద్యోగం చేస్తే డబుల్ పెన్షన్ పొందే వెసులుబాటు ఉంది. అయితే ఈ సదుపాయం మరణించిన మాజీ సైనికుల భార్యలకు వర్తించడం లేదు. కేంద్రం ఇచ్చేది కానీ, రాష్ట్రం ఇచ్చేది కానీ ఏదో ఒక పెన్షన్ మాత్రమే పొందాలనే విధానం అమల్లో ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేసిన మాజీ సైనికులు రెండు పెన్షన్లు పొందే వెసులు బాటు కల్పిస్తున్నాం. ఆ మాజీ సైనికుడు మరణిస్తే ఆయన భార్య కూడా రెండు పెన్షన్లు పొందే అవకాశాన్ని తెలంగాణ రాష్ట్రం కల్పిస్తుంది.

యుద్ధరంగంలో శౌర్యప్రతాపాలు ప్రదర్శించినందుకూ, ప్రాణాలు త్యాగం చేసినందుకూ గ్యాలంటరీ అవార్డు పొందిన సైనికులకు కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా గౌరవంగా కొంత నగదును అందిస్తున్నాయి. పరమ వీర చక్ర, మహావీరచక్ర, వీరచక్ర, అశోక చక్ర, కీర్తి చక్ర, శౌర్య చక్ర, సేనా మెడల్ లాంటి అవార్డులు పొందిన వారికి ఇతర రాష్ట్రాల్లో ఇస్తున్న దానికన్నా ఎక్కువ నగదు అందించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. పరమవీరచక్ర, అశోక చక్ర అవార్డు పొందిన వారికి పంజాబ్ ప్రభుత్వం గరిష్టంగా రూ.2 కోట్లు ఇస్తున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.10.00 లక్షలు ప్రకటించింది. ఇప్పటి నుంచి పరమవీరచక్ర అవార్డు పొందిన తెలంగాణ బిడ్డలకు రాష్ట్రప్రభుత్వం పక్షాన రూ.2.25 కోట్లు ఇవ్వాలని నిర్ణయించాం. మహావీర చక్ర, కీర్తిచక్ర అవార్డులు పొందిన వారికి పంజాబ్ ప్రభుత్వం దేశంలోనే గరిష్టంగా కోటి రూపాయలు ఇస్తున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రూ.8.00 లక్షలుగా నిర్ణయించారు. ఇప్పటి నుంచి తెలంగాణ రాష్ట్రం తరఫున మహావీరచక్ర, కీర్తి చక్ర అవార్డులు పొందిన తెలంగాణ బిడ్డలకు రూ.1.25 కోట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం.

వీరచక్ర, శౌర్యచక్ర అవార్డుల కింద పంజాబ్ రాష్ట్రం గరిష్టంగా రూ.50.00 లక్షలు ఇస్తున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ.6.00 లక్షలు ప్రకటించారు. ఇప్పుడు ఈ అవార్డు కింద తెలంగాణ రాష్ట్రంలో రూ.75.00 లక్షలు ఇవ్వాలని నిర్ణయించాం. సేనా మెడల్ గ్యాలంటరీ అవార్డు పొందిన వారికి హర్యానా ప్రభుత్వం గరిష్టంగా రూ.21.00 లక్షలు ఇస్తున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రూ.23,250 మాత్రమే ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వం సేనా అవార్డులు పొందిన వారికి రూ. 30.00 లక్షలు ఇవ్వాలని నిర్ణయించింది. మెన్షన్ ఇన్ డిస్పాచెస్ గ్యాలంటరీ అవార్డు పొందిన వారికి పంజాబ్, హర్యానా ప్రభుత్వం రూ.10.00 లక్షలు ఇస్తున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ.12,000గా నిర్ణయించారు. తెలంగాణ రాష్ట్రంలోమెన్షన్ ఇన్ డిస్పాచెస్ గ్యాలంటరీ అవార్డు పొందిన వారికి రూ.25.00 లక్షలు ఇవ్వాలని నిర్ణయించాం. సర్వోత్తమ యుద్ధ సేవా మెడల్ పొందిన వారికి కేరళ రాష్ట్రంలో రూ.20.00 లక్షలు ఇస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రూ.1.27లక్షలు ఇచ్చేవారు. తెలంగాణ రాష్ట్రం తరఫున సర్వోత్తమ యుద్ధ సేవా మెడల్ పొందిన వారికి రూ. 25.00 లక్షలు ఇవ్వాలని నిర్ణయించాం.

**12.40 మ.** ఉత్తమ యుద్ధ సేవా మెడల్ పొందిన వారికి కేరళ రాష్ట్రం రూ. 16లక్షలు ఇస్తున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రూ.75,000 ఇచ్చేవారు. తెలంగాణలో ఉత్తమ యుద్ధ సేవా మెడల్ పొందిన వారికి రూ. 20 లక్షలు ఇవ్వాలని నిర్ణయించాం. యుద్ధ సేవా మెడల్ పొందిన వారికి కేరళలో రూ. 2 లక్షలు ఇస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రూ. 34,000 ఇచ్చారు. తెలంగాణలో యుద్ధ సేవా మెడల్ పొందిన వారికి రూ. 5 లక్షలు ఇవ్వాలని నిర్ణయించాం.

సర్వీసు కాలంలో యుద్ధంలో మరణించిన సైనికులకు, ఇతర కారణాలతో మరణించిన సైనికులకు ఇస్తున్న పరిహారంలో ప్రస్తుతం వ్యత్యాసం ఉన్నది. ఇతర సదుపాయాల్లోనూ తేడా ఉన్నది. అయితే, యుద్ధంలో మరణించిన సైనిక కుటుంబాలకు ఏ రకమైన పరిహారం, సదుపాయాలు ఇస్తున్నారో, సర్వీసులో ఉండి, అనారోగ్యం, రోడ్డు ప్రమాదాల లాంటి ఇతర కారణాల వల్ల మరణించిన సైనికుల కుటుంబాలకు కూడా అదే పరిహారం ఇవ్వాలని నిర్ణయించాం.

రాష్ట్ర స్థాయిలోనూ, జిల్లా స్థాయిలోనూ ఉన్న సైనిక సంక్షేమ బోర్డులను బలోపేతం చేస్తాం. ప్రస్తుతం పాత పది జిల్లాల్లో బోర్డులున్నాయి. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన 21 జిల్లాల్లో కూడా ఏర్పాటు చేస్తాం. ఈ బోర్డుల ద్వారానే సైనిక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తాం.

సైనికులు, మాజీ సైనికుల పిల్లలకు ప్రభుత్వ గురుకుల పాఠశాలల ప్రవేశాల్లో రిజర్వేషన్ కల్పిస్తాం. మిలటరీ స్కూళ్లకు రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపునిస్తాం. విద్యా సంస్థల్లో స్కౌట్స్, గైడ్స్, ఎన్.సి.సి. శిక్షణను ప్రోత్సహిస్తాము. నేషనల్ డిఫెన్స్ అకాడమీలో చేరిన విద్యార్థులను ప్రోత్సహించడం కోసం ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయలు ఇస్తున్నాము.

తెలంగాణలో సైనిక్ స్కూల్స్ ఏర్పాటు చేయడానికి కేంద్రం అంగీకరించింది. ఈ స్కూల్‌ను వరంగల్‌లో ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. దీనికి సంబంధించి త్వరలోనే ఎంఓయు కుదుర్చుకోబోతున్నామని సంతోషంగా ప్రకటిస్తున్నాను.

ఉద్యోగ రీత్యా సైనికులు దేశంలోని వివిధ ప్రాంతాలకు మారుతుంటారు. రాష్ట్రం మారిన ప్రతిసారి వారి స్వంత వాహనాలకు ఆయా రాష్ట్రాల్లో తిరిగి లైఫ్ ట్యాక్సులు చెల్లించాల్సి వస్తున్నది. ఒకసారి ఏ రాష్ట్రంలోనైనా లైఫ్ ట్యాక్స్ చెల్లించిన వాహనానికి తెలంగాణలో తిరిగి ట్యాక్స్ వసూలు చేయవద్దని అధికారులకు ఆదేశాలు జారీ చేశాం.

సైనికులు నిర్మించుకునే ఇళ్లకు ఆస్తిపన్ను నుంచి మినహాయింపు ఇవ్వాలని నిర్ణయించాము. సైనికుల భార్య పేర ఉన్న ఇంటికి కూడా ఈ మినహాయింపు వర్తిస్తుంది. డబుల్ బెడ్ రూం ఇళ్లలో కూడా మాజీ సైనికులకు రెండు శాతం కోటా ఇవ్వాలని నిర్ణయించాము.

రెండవ ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న వీర సైనికులు, వారి భార్యలకు ఇచ్చే పెన్షన్‌ను మూడు వేల రూపాయల నుంచి ఆరు వేల రూపాయలకు పెంచాము. స్పెషల్ పోలీస్ ఆఫీసర్లుగా పనిచేస్తున్న మాజీ సైనికోద్యోగులకు జీతాలు పెంచాలని, ఆ జీతాలను ప్రతీ నెలా ఇతర ఉద్యోగులతో పాటు క్రమం తప్పకుండా చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటాం.

రాబోయే రోజుల్లో సైనికుల సంక్షేమం కోసం మరిన్ని చర్యలు చేపట్టేందుకు రాష్ట్రస్థాయిలో సైనిక సంక్షేమ సలహా మండలి ఏర్పాటు చేశాం. ఈ మండలితో ప్రభుత్వం నిరంతరం చర్చిస్తూ, సైనికుల సంక్షేమం కోసం తీసుకునే చర్యలను సమన్వయ పరుస్తుంది. తెలంగాణ రాష్ట్రంలోని సైనికులు, మాజీ సైనికులు, వారి కుటుంబాలు సమాజం నుంచి గౌరవాభిమానాలు పొందుతూ, మెరుగైన జీవితం గడిపేందుకు వీలుగా అవసరమైన అన్ని చర్యలు ప్రభుత్వం చిత్తశుద్ధితో చేపడుతుందని సభకు తెలియజేస్తున్నాను. జై హింద్... జై జవాన్... జై తెలంగాణ.

మిస్టర్ చైర్మన్: రాష్ట్రంలోని అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం, అభివృద్ధి కొరకు అమలు చేస్తున్న పథకాల గురించి వివరించవలసిందిగా ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ) శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ గారిని కోరుతున్నాను.

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): چیرمین صاحب! بہت بہت شکریہ۔ اس ہاؤز میں دو سال سے مسلسل ہم نے کوشش کی اور آپ نے بھی کوشش کی، لیکن موقع نہیں ملا تھا کہ ہم اقلیتی بہبود پر short discussion کرسکیں۔ آج ہم آپ کے بہت بہت شکرگزار ہیں کہ آپ نے آج اس ایوان میں اقلیتی بہبود پر short discussion کرنے کا ہمیں موقع دیا۔ اسی لئے میں چیرمین صاحب سے گزارش کرتا ہوں کہ وقت کی limit مت لگایئے کیونکہ دو سال کے انتظار کے بعد آج سب اقلیتوں جیسے مسلم، سکھ، عیسائی، جین، بدھ وغیرہ کے اوپر بات کرنے کا موقع دیا گیا لہذا میں امید کرتا ہوں کہ آپ کی بیل آج جلدی نہیں بجے گی۔ تو ابھی ڈپٹی سی ایم صاحب نے ہمیں جو رپورٹ hand over کیا ہے، اس میں ان کے ڈھائی سالہ دور میں اقلیتی بہبود کے لئے کون سے اسکیمات ہیں، ان پر تفصیل سے روشنی ڈالی لیکن مجھے افسوس کے ساتھ کہنا پڑتا ہے کہ اس کے اندر تقریباً 90% جھوٹ کے سوا کچھ نہیں ہے، کیونکہ اس کا ثبوت بھی میں آگے چلتے ہوئے دوں گا۔

جناب محمد محمود علی (Janab Md.Mahamood Ali): صاحب! یہ کونسل ہے، اس کو respect دینا چاہئے۔ پہلے آپ اپنا کیا کرے، وہ بھی دیکھ لیں۔ ہم compare کرکے بتائیں گے کہ آپ کیا کرے، ہم کیا کرے۔ یہ ہم آپ کو بتا دیں گے۔ صرف شکایت کرنے کی ایک ہی عادت ہے۔

نہیں نہیں، بات یہ ہے کہ جھوٹ کا لفظ آپ استعمال مت کیجئے۔ وہ لفظ برائے مہربانی نکال دیجئے۔

మిస్టర్ చైర్మన్: మైనారిటీల సంక్షేమం గురించి ప్రభుత్వ కార్యక్రమాలపై లఘు చర్చను ప్రారంభించవలసిందిగా ఎల్ఓపి శ్రీ మహమ్మద్ అలి షబ్బీర్‌గారిని కోరుతున్నాను.

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): کرسچن بھون کی تعمیر کے لئے دس کروڑ روپے منظور کئے۔ 25 دسمبر کو دو سال پورے ہو گئے۔ Respected Hon'ble Chief Minister صاحب نے جا کر سنگ بنیاد رکھا تھا۔ دو سال ہو گئے، نہ کرسچن بھون بنا، نہ امبیڈکر بھون بنا، نہ دلت بھون بنا، کچھ نہیں ہوا۔ یہ جھوٹ نہیں ہے تو کیا ہے؟

**1.00 మ.** Md. Ali Shabbir

ہم بتائیں گے آپ کو ابھی۔ ہم نے کیا کیا۔ چیرمین صاحب! آج بجٹ سے شروعات کریں گے کیونکہ بجٹ کے بارے میں یہ کہا گیا کہ 1204 کروڑ روپے اس سال بجٹ دئے۔ قابل مبارکباد ہے کہ بجٹ میں اس سال اچھا اضافہ کیا گیا۔ لیکن اگر 2014-15, 2015-16 اور 2016-17، یہ تین بجٹ اگر ہم دیکھیں گے تو پہلے بجٹ میں ہزار کروڑ میں کتنا خرچ کئے؟ 46%، ہم نے اسی کونسل میں سی ایم صاحب سے کہا کہ سی ایم صاحب، آپ اس کو carry forward کیجئے، سی ایم صاحب نے کہا کہ چونکہ دس مہینے ہی کا بجٹ تھا، نئی سرکار ہے، اگلے سال سابقہ بجٹ جو بچ گیا ہے، ہم اس کو carry forward کریں گے۔ آپ ہی کے سامنے اسی کونسل میں سی ایم صاحب نے تیقن دیا، لیکن وہ تیقن پورا نہیں ہوا، carry forward نہیں ہوا، پھر اگلے سال گیارہ سو بجٹ ہوا، پھر وہی 45% بجٹ ہی release ہوا، پھر ہم نے کہا کہ پھر 40% ہے، پھر بھی کہا گیا کہ نہیں نہیں، ہم اس پر عمل کریں گے، اسٹاف نہیں تھا، اب تیسرا بجٹ 1204 کروڑ کا ہے، آج تک بھی 1204 کروڑ میں چیرمین صاحب، کتنا خرچ ہوا؟ Budget released only Rs.635 crores. Expenditure Rs.272 crores. Budget spent in 9 months only 25% بجٹ کا خرچ ہوا، release تو ٹھیک ہے 600 crores ہوا، لیکن کہاں آ کر رکا؟ کھجور اکا جھاڑ میں، اسی طریقہ سے پھر ہمارے محکمہ کا جو amount release ہوا، وہ amount جا کر آپ کی treasury میں رک گیا۔ تو ہم کو یہ چاہئے کہ اندھا چاہتا ہے آنکھ، اس کو روشنی چاہئے، اس کے لئے آپ روشنی کی بات کرو۔ ہم نے دے دیا، ہم نے یہ کر دیا، یہ ٹھیک ہے، آپ کا یہ بجٹ بتا رہا ہے کہ آپ نے صرف 25% ہی بجٹ release کیا، اور آپ کی کوئی بھی اسکیم پائے تکمیل کو نہیں پہنچی۔ مثال کے طور پر ہم پہلے employment سے آئیں گے۔ Minorities Finance Corporation کے اندر not a single scheme

حکومت کے دور میں یہ بات ہوئی تھی کہ حج ہاؤز میں مکمل سہولیات نہیں ہیں، نیا حج ہاؤز بنائیں گے۔ حکومت نے 2012 میں 12 کروڑ روپے حج کمیٹی اور وقف بورڈ کو دیے۔ آج تک زمین identify نہیں ہوئی۔ کبھی کہا گیا کہ ہم پہاڑی شریف میں بنائیں گے۔ وہ کچھ نہیں ہوا۔ اب موجودہ حج ہاؤز کے پاس جو عمارت بنی ہوئی ہے، ڈیڑھ سال تک تو اس کا بلدیہ سے جھگڑا رہا۔ وہ عمارت کیوں مکمل نہیں ہو رہی ہے؟ اس کو خریدنے کے لئے 50-100 کروڑ روپے لگ گئے ہیں۔ خریدنے کے لئے 22 کروڑ، اس کے بعد تعمیر کے لئے 20 کروڑ، یہ مسلمانوں کا پیسہ ہے، اوقاف کا پیسہ، کئی اداروں کا پیسہ ہے، آپ اس کے لئے کوئی کاروائی نہیں کرتے۔ عمارتیں پوری مکمل ہوتیں، حج ہاؤز کی عمارت کیوں مکمل نہیں ہوتی؟ اس کے بازو میں land acquisiton کے تحت 7 کروڑ میں ہم نے اتنی بڑی عمارت حاصل کی۔ اس کا کیا ہوا؟ اس کے لئے کیا proposals ہیں؟ وہ پرانا حج ہاؤز ہے، نئے حج ہاؤز کی اسکیم ہے یا نہیں ہے، کیا بنانا چاہ رہے ہیں یا نہیں بنانا چاہ رہے ہیں؟ اس کے اوپر آپ کو تفصیل سے بیان کرنا ہے۔ تو چیرمین صاحب، میں یہ چاہتا ہوں کہ اب ہم Education میں آئیں۔ اب میرے پاس ایک پیپر ہے، میں یہ آپ کو دے رہا ہوں۔ اس کے اندر 2015-16 تک ہمارے پاس کتنے Minority Engineering Colleges تھے؟ ان میں مسلم 40، آج آپ کے 18 کالجس بند ہو گئے۔ اب وہ آپ کے منسٹر صاحب جواب دیں گے کہ کیوں بند کئے۔ اس کے بعد میں نام بھی سناتا ہوں کہ یہ کالجس جو بند ہو گئے ہیں، ممتاز کالج، گرین فورٹ کالج، انوار العلوم کالج، آصفیہ کالج، آزاد انجیرنگ کالج، موتا کالج، سید ہاشم کالج فرح کالج، ڈاکٹر وی آر کے کالج، یوسف سلطان کالج، منان کالج، مغل کالج، سید ہاشم کالج، نور کالج، سٹی وومن میڈکل کالج تو پہلے تھے 19,240 seats, اب صرف 9,380 seats, remaining جو واپس چلے گئے، وہ 9,860 seats cancel ہو گئے۔ آپ کے seats cancel ہو گئے، میں آپ کے ذریعہ یہ پیپر بھیج رہا ہوں۔ تو کہاں ترقی ہوئی تلنگانہ کی؟ کہاں ہوئی؟ تعلیم میں آپ کہاں ہیں؟ صاحب! ایک بات آپ نے اپنے نوٹ میں اچھی کہی کہ 1994-95 میں ایک کروڑ 95 لاکھ کا ہی بجٹ تھا، بالکل صحیح ہے۔ ڈپٹی سی ایم صاحب! یہ اعزاز مجھے اور میری حکومت کو جاتا ہے کہ سب سے پہلے ہندوستان میں 1993 میں Minorities Welfare Department آندھرا پردیش میں وجود میں آیا۔ وہاں سے بجٹ کا سلسلہ شروع ہوا۔ وہاں سے لے کر 2013-14 میں ہزار کروڑ تو چلے گئے۔ آج ایک تلنگانہ میں 1200 کروڑ ہے، اس میں کوئی شک نہیں ہے، لیکن میں یہ کہنا چاہ رہا ہوں آپ نے یہ یاد دلایا کہ یہ محکمہ کیسے بنا۔ اس کے لئے میں آپ کا شکریہ ادا کرتا ہوں کہ آپ نے سابقہ چیزوں کو غلط نظر سے پیش کیا لیکن سچائی یہی ہے کہ ہم کس طریقہ سے اس کو آگے لے کر گئے۔

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: రాజేశ్వర్‌రెడ్డి గారూ, యల్‌ఓపి గారు మాట్లాడవలసింది పూర్తయిన తర్వాత మీరు ఏదైనా చెప్పదలుచుకుంటే అప్పుడు చెప్పండి. మధ్యలో వారికి అంతరాయం కలిగించకండి.

Mohd Ali Shabbir

صاحب! Overseas scholarship scheme کے بارے میں بات کئے، اچھی اسکیم ہے۔ ہم نے اس کو appreciate کیا، لیکن کیا ہوا آخر میں؟ جو بچے باہر گئے، اٹک گئے۔ ان کو second instalment نہیں پہنچا۔ ان کے ماں باپ پریشان ہیں کہ دس پندرہ لاکھ کی فیس ہم کہاں سے بھر سکیں گے؟

ఆనాడు మేము ఇచ్చిన కంప్యూటర్లన్నీ నేడు గాలిలో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ముస్లిం జనాభా 7 నుంచి 8శాతం ఉంటుంది, ఉర్దూ మాట్లాడే వారి సంఖ్య తక్కువగా ఉంటుంది. అక్కడ 23 జిల్లా లుంటే 6 జిల్లాలలో ఉర్దూ సెకండ్ ల్యాంగ్వేజీగా ఉంది. అక్కడ అన్నీ సక్రమంగా జరుగుతున్నాయి. కానీ ఇక్కడ అలా జరగడం లేదు. ఇంతకు ముందు తెలంగాణాలో ఉన్న పది జిల్లాలలో, తొమ్మిది జిల్లా లలో ఉర్దూని సెకండ్ ల్యాంగ్వేజీగా పెట్టారు. మన దగ్గర 12శాతం ముస్లిం జనాభా ఉంది. ఉర్దూ మాట్లాడే వారి సంఖ్య అధికంగా ఉంది. కానీ ఉర్దూ అకాడమీ సరిగా పని చేయదు, ఉర్దూ కంప్యూటర్ సెంటర్లు, ఉర్దూ లైబ్రరీలు అన్నీ మూత పడ్డాయి.

کیا حبیب صاحب بولئے، میں نے اسکیم کی تعریف کی۔ لیکن بے چارہ کو اردو نہیں آتی نہیں معلوم یا پھر وہ اردو دشمن ہے نہیں معلوم۔ یا اقلیتی دشمن ہے نہیں معلوم مجھے۔ جو چیز تمہاری تعریف میں بولے اس کو بھی غلط بتا رہے ہیں، تو میں کیا بتاؤں؟ ہم نے کہا کہ اچھی اسکیم تھی، لیکن---

ఓవర్‌సీస్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాము మంచిదే కానీ దానికి తూట్లు పొడిచారు. విదేశాలలో చదువుతున్న ముస్లిం మైనారిటీ విద్యార్థులకు సెకండ్ ఇన్‌స్టాల్‌మెంటు రిలీజ్ కాలేదని చెబుతున్నాను.

1.00
మ.

Sri Mohd Ali Shabbir…

صاحب، اسی طریقہ سے ہم نے residential schools کی بات کہی۔ اسی ہاؤز میں ہم اور ہمارے ممبرس نے کہا کہ ٹھیک ہے 71 minority residential schools کھولے۔ ہم بھی کھولے تھے۔ آج کاماریڈی کلکٹر آفس کی بلڈنگ سب سے بڑی بلڈنگ۔ آپ کا minority residential school تھا، وہ بچے آس لگا کر بیٹھے تھے کہ دس سال کے بعد ہماری بلڈنگ آئی، اب تو ہم بلڈنگ میں جا کر پڑھیں گے، ان کا خواب چکنا چور ہو گیا، وہ بلڈنگ کلکٹر کو دے دئے، وہ بچے پھر روڈ پر ہیں، پھر وہی کرایہ کی بلڈنگ میں بچے ہیں۔ یہ کہاں کا انصاف ہے؟ یہ کیسا انصاف ہے کہ وہ بچوں کے نام سے بنائے سو 12-13 کروڑ کی بلڈنگ، وہ بچوں کو نہیں دی گئی، آپ کا کلکٹر آفیس تو کہیں بھی چل سکتا۔ وہ بچوں کو وہیں کرایہ کے ٹین شیڈ میں رکھے اور وہ بلڈنگ آپ کلکٹر آفیس کو دے دئے۔ میں آپ سے مطالبہ کر رہا ہوں کہ آپ کلکٹر آفیس کے لئے کہیں کوئی اور بلڈنگ کرایہ پر لو۔ ان بچوں کو ایک بار بتائیں کہ آپ بھی بارہ کروڑ کی بلڈنگ میں پڑھنے کے حقدار ہیں۔ آپ بھی پڑھو اس میں۔ اس کے بجائے کرایہ کی عمارت میں رکھے۔ آج جو residential schools ہیں، ان کے اندر 350 crores کا بجٹ ہے لیکن بجٹ میں سے بہت کم پیسہ خرچ ہوا۔ میری امید ہے، سی ایم صاحب نے سنگرانتی کے دن اچھا اعلان کیا کہ SC/ST/BC کے لئے recruitment کر رہے ہیں لیکن اس میں minority residential schools کے اسٹاف کے لئے notification کی بات نہیں کی گئی۔ اس کے لئے میں مطالبہ کرتا ہوں کہ ان ہی بچوں کے ساتھ اسی notification میں minority residential schools کے لئے بھی permanent staff کے

لے notification تو چاہئے۔ اب دوسری اسکیموں میں میں زیادہ بات نہ کرتے ہوئے، کیونکہ آپ نے وہ وقف کل بھائی لیکن میں یہ کہنا چاہ رہا ہوں کہ آپ نے اجمیر شریف کا ذکر کیا۔ کیا ہوا بھائی اتنی publicity دے؟ پانچ کروڑ دے دے۔ ارے بھائی پانچ کروڑ کا اعلان کرنے سے نہیں ہوتا، زمین کیوں نہیں لی؟ آپ کو وہاں کی سرکار نے زمین کیوں نہیں دی؟ آپ زمین خریدنا تھا۔ کیا ضروری ہے کہ اتنی قیمتی جگہ پر وہاں کی سرکار آپ کو زمین دے گی؟ یہ سوچ سمجھ کر عوام کو گمراہ کرنے کے لئے آپ نے یہ بات کہی کہ ہم نے پانچ کروڑ دے۔ ایک شہر Guest House بنایا جائے گا۔ کہیں بھی ہو۔ چیرمین صاحب! pilgrims کے علاقہ میں۔۔۔ آپ نے یادادری کو develop کیا، ہم بہت خوش ہوئے۔ چلو ہمارے تلنگانہ کی ایک مندر کو بہت develop کیا جا رہا ہے۔ آپ نے کہا کہ وہاں بھی ہم facilities provide کریں گے، ہم بھی خوشی منائے مبارکباد دے۔ لیکن کیا ہے، وہاں کی حکومت دے گی تو ہم بنائیں گے۔ حکومت کیوں دے گی؟ وہاں پر BJP کی سرکار ہے۔ وہ آپ کو کیوں زمین دے گی؟ آپ کو وہاں پر زمین خریدنا تھا۔ آج بھی میں بول رہا ہوں کہ آپ وہاں پر زمین خرید کر بنائیے۔ اور کیرالا کے اندر بھی ایناجی کے پاس زمین خرید کر بنانے کی بات کی، ہم بھی خوش ہوئے لیکن وہاں کا کہاں تک ہوا، مجھے idea نہیں ہے۔ مگر ہم یہ چاہ رہے ہیں کہ آپ وہاں پر زمین خرید کر بنائیے۔ ہم پانچ کروڑ دے دے۔ کس کو دے؟ آپ کے خزانے میں ہیں۔ وہاں کی سرکار آپ کو زمین کب دے گی، کیسے دے گی، اتنی قیمتی زمین کون دے گا؟ یہ سوچ کر صرف publicity سے نہیں ہوگا۔ چاپلوسی دینے سے نہیں ہوگا۔ ان کو تعلیم دیجئے۔ بچے چاہ رہے ہیں تعلیم۔ ہم نے یہاں کی غربت کو دیکھ کر سچر کمیٹی کی رپورٹ پر عمل کرتے ہوئے چار فیصد تحفظات دے۔ چار فیصد سے ایک سال ہم نے پانچ فیصد دیا۔ 2004-05 میں ہم

నేను అడిగేదేమంటే హజ్ హౌజ్ విషయంలో గానీ, ఇతరత్రా విషయాల్లో ప్రభుత్వం కాంక్రీట్‌గా ముందుకు రావాలని మీద్వారా కోరుతున్నాను.

نے socially backward Muslims کو reservation 5% دیا۔ ان تحفظات سے 12 لاکھ بچے ڈاکٹرس، انجینیرس، M.Pharmacy، MBA/MCA یہ سب کئے ہیں۔ اس کی وجہ آج مسلمانوں میں تعلیم کا جو رواج چلا ہے، ہم نے چار میڈکل کالجس دے، چالیس انجینیرنگ کالجس دے، لیکن آج انجینیرنگ کالجس بند ہو جا رہے ہیں، میڈکل کالجس بند ہو جا رہے ہیں، میڈکل کالجس آپ کے ہاتھ میں نہیں ہیں۔ MCA کا پرابلم ہے تو میں یہ چاہ رہا ہوں۔۔۔

అలాగే మైనారిటీ వెల్ఫేర్‌లో అన్ని పోస్టులు ఖాళీలుగా ఉన్నాయి.

ڈھول بجالیں گے ہم لوگ بولے تو ڈھول تھوڑے دن بجتا۔ پھر ڈھول پھٹ جاتا۔ آپ نے امام صاحبوں کا ذکر کیا کہ ہم ایک ہزار روپے امام صاحبوں کو اور ایک ہزار موذن صاحبوں کو، ایک مسجد کو دو ہزار دے رہے ہیں۔ وہ بھی وقت پر نہیں دے رہے ہیں۔ اب ہمارے سدھاکر ریڈی صاحب غصہ کرتے کہ کیا صاحب، آندھرا والوں کا نام کیوں بولے؟ یہی سرکار، ہم تو richest State ہیں، ہم اعلان کئے کہ ہم 8000 surplus والی ریاست ہیں، بازو والے کے پاس پیسہ نہیں ہے، لیکن وہ ایک مسجد کو آٹھ ہزار روپے دے رہے ہیں، جبکہ آپ دو ہزار دے رہے ہیں۔۔۔ اوہو، دو ہزار روپے، امام صاحب کی بے عزتی، موذن صاحب کی بے عزتی، ان کو ہم دے رہے ہیں، دے رہے ہیں، اتنی publicity مت کرو، ان کی غریبی کا مذاق مت اڑاؤ۔ وہاں 8,000 روپے دے رہے ہیں، معلوم کر لو آپ کے آفیسرس سے۔

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ (మైకు లేకుండా) : ఆ కమిటీకి జుడీషియల్ పవర్స్ ఉన్నాయి.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : ఇప్పుడు కూడా ఆన్ రికార్డ్ చెబుతున్నాను. As per Act 1953 it is not a Judicial Commission. Sudheer Commission is not a Judicial Commission.

میں آپ سے کہنا چاہتا ہوں کہ محکمہ اقلیتی بہبود میں جو 250 vacancies ہیں، only 31 members اس میں کام کر رہے ہیں، باقی پورے vacancies خالی ہیں۔ 32 مہینے ہو گئے، ڈھائی سال، اس کا period سے زیادہ ہو گیا آپ کا۔ اس کو فوری issue کر کے complete کرو۔ اس کے ساتھ ساتھ آپ نے اپنے manifesto میں جو وعدے کئے تھے، ان وعدوں کو پورا کرنے کے لئے میں آپ سے بھی گزارش کرتا ہوں کہ short discussion میں ہم نے جن چیزوں کو آپ کے سامنے رکھا، میں کہتا ہوں کہ publicity کم کرو، work کرو۔ آپ مکہ مسجد میں جاتے ہیں اور اعلان کرتے ہیں کہ ہم اسٹاف کی تنخواہیں بڑھا دیں گے۔ وہاں کے اسٹاف کو چھ چھ مہینے تک تنخواہیں نہیں ملتیں تو یہ آپ کا کیا اعلان ہے؟ آپ جائیے، دعا کروائیے، ہمیں اعتراض نہیں ہے۔ لیکن آپ ان لوگوں کو تنخواہیں دیجئے، مسجد کے development کے لئے جو فنڈس رکھے جاتے ہیں، وہ نہیں دئے جاتے۔ اس لئے میں یہ کہتا ہوں کہ آپ نے کہا تھا کہ تامل ناڈو کی طرح 9th Schedule میں ہم 12% Muslim reservation چار مہینے میں دیں گے۔ یہ کے سی آر صاحب کی زبان ہے۔ وقت آنے پر میں گردن کٹا دوں گا، میں وعدے سے پیچھے نہیں ہٹوں گا۔ چار مہینے چار 32 مہینے ہو گئے۔ پہلے آپ بی سی کمیشن بول کر بغیر دانت والے شیر کو پیدا کئے، سدھیر کمیشن کو ڈالے، وہ study کے لئے کام آسکتا۔ ان کے پاس کوئی judicial powers نہیں ہیں۔ Judicial Commission ڈالنے کا وقت آیا، پھر آپ یہاں ایک تعلیمی کے۔ آپ ایک Academician کو ڈال دئے۔ اب تک جو روایت ہے وہاں پر۔۔۔

Commission of Inquiry Act کے تحت بنایا گیا وہ۔ اب جو ڈالے آپ سری راملو جی کو، وہ Judicial BC Commission ڈالے، اس کے لئے ہم نے welcome بھی کیا، لیکن وہاں ایک lacuna ہے، ایک technical point ہے، یہ reservation case سپریم کورٹ اور ہائی کورٹ کے بیچ میں ہے۔ پہلے 2004 میں جسٹس سدرشن ریڈی کا پانچ ججوں کا بینچ بیٹھا، پھر اس کے بعد جسٹس بلال نزکی کے پانچ ججس بیٹھے، انیل دھاوے کے سات ججس بیٹھے، پھر سپریم کورٹ کے constitutional bench کے سامنے چار فیصد کا reservation ہے، اس لئے اس کی اہمیت بڑھ جاتی ہے کہ یہ Supreme Court کے Constitutional Experts ہیں، آپ ان کی رائے حاصل کر کے بی سی کمیشن کو ڈالنا تھا، آپ judicial آدمی کو نہیں ڈالے۔ پہلے جسٹس پٹوسوامی، جسٹس سبرامنیم سوامی وغیرہ کو ڈالے تھے، آج بھی ہم آپ سے کہتے ہیں کہ آپ بی سی کمیشن کی رپورٹ جلدی منگوائیے۔ سدھیر کمیشن 9-12 بول رہا ہے، یہ لوگ 12 بول رہے ہیں۔ کس کی بات صحیح ہے؟ آج جو وعدہ کئے وہ جلد پورا کیجئے اور مسلمانوں کو 12% reservation دیجئے۔ ہمارے 4% سے 12 لاکھ بچے آج educated بنے، ان کو نوکریاں ملیں، گرام پنچایت کے سرپنچ بنے، MPTC بنے، ZPTC بنے، حیدرآباد میں مسلم کارپوریٹرس بی سی کوٹہ میں بنے۔ یہ سب کانگریس کی وجہ سے ہوا ہے۔ آپ 12% دیں گے تو لوگ آپ کو اور یاد کریں گے، ہمیشہ یاد رکھیں گے آپ کو۔

శ్రీ డి.రాజేశ్వర రావు : మైనారిటీ సంక్షేమం అంశంపై మాట్లాడేందుకు అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ చంద్రశేఖర్ రావు గారు ఎన్నికల సమయంలో వాగ్దానం చేయకుండా మైనారిటీలు ఎవరైతే సామాజికంగా వెనుకబడి వాస్తవంగా బాధపడుతున్నారో వారి

కుటుంబాలు ఆర్థికంగా బాగుపడాలని వారిపట్ల ప్రత్యేకంగా శ్రద్ధ వహించి ముస్లీంలకి, సిక్కులకి, క్రిస్టియన్లకు అలాగే ఇతరత్రా మైనారిటీలకి సంబంధించిన అన్ని జాతులను తృప్తి పరుస్తూ వారిని కాపాడుతున్న గౌరవ ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు.

దేశంలోని ఏ రాష్ట్రం కూడా మైనారిటీలను ఈవిధంగా ఆదుకోవడం లేదు. అలాగే మైనారిటీల ఆడపిల్లల వివాహాల కొరకు ప్రభుత్వం రూ.51వేలు ఇవ్వడం చాలా సంతోషకరం. ఎందుకంటే, వాస్తవాలు చెప్పాలి. చెప్పకపోతే మనల్ని దేవుడు కూడా క్షమించడు.

అదేవిధంగా ఒక చర్చి నిర్మించుకోవాలంటే గతంలో కలెక్టర్ అనుమతి కొరకు నాలుగైదు సంవత్సరాలు తిరిగినా కూడా నిర్మాణ అనుమతి వస్తుండేది కాదు. కానీ, గౌరవ ముఖ్యమంత్రి గారు గోల్కొండ ఖిల్లాలో పతాకావిష్కరణ కార్యక్రమంలో అనౌన్స్ చేస్తూ ఇప్పటి నుండి ఈ రాష్ట్రంలో ఎవరైనా చర్చిలు నిర్మించుకోవాలంటే గ్రామ పంచాయతీ మరియు మున్సిపాలిటీల్లో అనుమతి పొందవచ్చని తెలియజేయడం జరిగింది. అందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

రాష్ట్ర ప్రజలందరూ బాగుండాలని క్రైస్తవులు చర్చిల్లో ఆరాధిస్తారు. గతంలో క్రిస్టియన్లను ఎవరూ పట్టించుకోలేదు, వీరంతా గుడ్డిగా ఓట్లు వేస్తారని అనుకునేవారు. వారి గురించి ఎవ్వరూ ఎన్నడు కూడా ఆలోచించలేదు. క్రైస్తవ మతం అనేది వారి విశ్వాసం, అది మతం కాదని గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక మంచి మాట చెప్పారు. అంటే, పుట్టుకతోని వచ్చేది కులం. ఎవరి విశ్వాసాన్ని బట్టి వారు దేవుణ్ణి ప్రార్థిస్తుంటారు. కానీ, వారు క్రీస్తుని మొక్కడం వల్ల వారిని ఇన్ని రోజులు ప్రక్కన పెట్టారు. మేము ఏ కులంలోనైతే పుట్టామో ఆ కులం రిజర్వేషన్ కల్పించాలని ఎన్నోమార్లు ధర్నా చేయడం జరిగింది. కానీ, ఈ రాష్ట్రంలో ఎవరైతే దళిత క్రిస్టియన్లు ఉన్నారో వారందరికీ ఎస్సీ క్యాటగిరి క్రింద వారికి స్పెషల్‌గా నేను ఇస్తానని అనౌన్స్ చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారని తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : రాజేశ్వర రావు గారు, మీ చర్చను తిరిగి రేపు కొనసాగించాల్సిందిగా కోరుతూ బుధవారం 18వ తేది ఉదయం 10గం.లకు తిరిగి సమావేశం అయ్యేందుకు సభను వాయిదా వేయడమైనది.

(The House, then adjourned at 1.34 p.m. to meet again on Wednesday, 18th January, 2017 at 10.00 a.m.)

☺☺☺

**"Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad."**